**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA






Telangana సంపుటి:1, | సంచిక:82 | volume : 1, Issue : 82 | సోమవారం 20 అక్టోబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00


## రైతు రాజు కావాలంటే మీరు చేసే పనుల్లో నిజాయితీ ఉండాలి




తెలంగాణలో రైతులకు అండగా ఉంటూ వారికి సంబంధించిన భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాల్సిన గురుతరమైన బాధ్యత లైసెన్స్ పొందిన సర్వేయర్లపై ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.లైసెన్స్ పొందిన సర్వేయర్లు తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ శిల్పకళా వేదికలో లైసెన్స్ సర్వేయర్లుగా శిక్షణ పొందిన అభ్యర్థులకు లైసెన్స్‌ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో కలిసి సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సీఎం రేవంత్ మాట్లాడుతూ.. "ఎల్లప్పుడూ రైతులకు అండగా నిలవాలి. రైతు రాజు కావాలంటే మీరు చేసే పనుల్లో నిజాయితీ ఉండాలి. రైతుకు అన్యాయం చేస్తే మన కుటుంబ సభ్యులకు అన్యాయం చేసినట్టే. మీరంతా కష్టపడితే తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరొస్తుంది. ఆ గురుతరమైన బాధ్యత మీ భుజస్కందాలపై పెట్టి గ్రామాలకు, తండాలకు పంపిస్తున్నాం.రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన 1 కోటి 60 లక్షల ఎకరాల భూములు యజమానుల వద్ద ఉంది. 140 సంవత్సరాలుగా వివిధ చట్టాలు అమలులోకి వచ్చినప్పటికీ సమస్యలు ఇంకా పరిష్కారం లభించలేదు. సరిహద్దుల విషయంలో ఏ రైతు కూడా పరిష్కారం కాకుండా ఇబ్బంది పడొద్దని మిమ్మల్ని నియమించడం జరిగింది. తెలంగాణ ప్రజలకు కన్న తల్లిపై ఎంత మమకారం చూపిస్తారో గ్రామంలో తమ భూమి మీద అదే మమకారం చూపిస్తారు. భూ యజమానుల సరిహద్దులను పరిరక్షించే బాధ్యత మీపై పెట్టాం. దేశంలోనే మొదటి స్థానంలో ఉండే విధంగా ఒక అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ సంకల్పానికి మీరంతా సహకరించాలి. రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రణాళికలు రచించుకోవాలని తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌తో ముందుకు వెళుతున్నాం. మీరంతా విజన్‌లో భాగస్వాములు కావాలి. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ ఆర్థిక శక్తిగా 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యం చేరుకోవాలంటే మీ సహకారం ఉండాలి" అని కోరారు.

## భారత్ వైపు కన్నెత్తి చూడొద్దని
## పాకిస్తాన్‌కు పరోక్షంగా హెచ్చరిక



లక్నోలో తయారైన మొదటి బ్యాచ్ బ్రహ్మోస్ క్షిపణులు సైన్యానికి అప్పగింత.రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాకిస్తాన్‌ను గట్టిగా హెచ్చరించారు. పాకిస్తాన్‌లో ప్రతి అంగుళం బ్రహ్మోస్ క్షిపణి పరిధిలోనే ఉందని స్పష్టంచేశారు. ఆపరేషన్ సిందూర్ కేవలం ఒక ట్రైలర్ మాత్రమేనని అన్నారు. భారత్‌పై మరోసారి కయ్యానికి కాలుదువ్వితే అసలు సినిమా చూపించక తప్పదని పరోక్షంగా తేల్చిచెప్పారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో బ్రహ్మోస్ క్షిపణుల శక్తిసామర్థ్యాలు ఏమిటో ప్రపంచం చూసిందన్నారు.యుద్ధంలో భారత్ విజయం సాధించడం యాదృచ్ఛికం కాదని, అదొక అలవాటుగా మారిందని వ్యాఖ్యానించారు. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలోని బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌లో తయారైన మొదటి బ్యాచ్ బ్రహ్మోస్ క్షిపణులను రాజ్‌నాథ్ సింగ్ శనివారం సైన్యానికి అప్పగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నానాటికీ బలీయమైన స్వదేశీ శక్తిగా ఎదుగుతున్న భారత్‌కు ఈ క్షిపణులు ఒక ప్రతీక అని అభివర్ణించారు.బ్రహ్మోస్ అంటే కేవలం మిస్సైల్ కాదని, భారతదేశ వ్యూహాత్మక విశ్వాసానికి ఆధారమని చెప్పారు. త్రివిధ దళాలకు ఇదొక మూలస్తంభంగా మారిందన్నారు. "ఆపరేషన్ సిందూర్‌లో జరిగినదంతా ట్రైలర్ మాత్రమే. ఒక కొత్త పాకిస్తాన్‌ను భారత్ సృష్టించగలదని పాకిస్తాన్‌కు తెలిసొచ్చింది. కానీ, 'సమయం వచ్చినప్పుడు'.. ఇంతకంటే ఎక్కువ చెప్పాల్సిన అవసరం లేదు. మీరంతా తెలివైనవాళ్లని నాకు తెలుసు. చెప్పకుండానే అర్థం చేసుకోగలరు" అని రాజ్‌నాథ్ వ్యాఖ్యానించారు.

## వాయు కాలుష్యం
### అధ్వాన స్థితికి చేరిన ఢిల్లీ.....



- విజిబిలిటీ తగ్గుదల కారణాలు...
- ప్రజల ఆరోగ్య సమస్యలు...
- భవిష్యత్తు చర్యలు మరియు అవసరాలు...

దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం స్థాయిలు అధ్వాన స్థాయికి చేరడం పలు ఆరోగ్య, పర్యావరణ సమస్యలకు దారితీస్తోంది. నాలుగో రోజు వరుసగా ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ మూడు వందలకు పైగా నమోదవడం, గాలి నాణ్యత చాలా తక్కువగా ఉందని సూచిస్తుంది. ఇది ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు, గర్భిణీ స్త్రీలు, శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతున్న వారికి తీవ్రమైన ముప్పుగా మారుతోంది. ప్రజలు దీని కారణంగా తమ రోజువారీ జీవితంలో అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితిని బట్టి గాలి కాలుష్య నియంత్రణ చర్యలను మరింత పెంచాల్సిన అవసరం స్పష్టం అవుతుంది.

## అల్పపీడనం ఎఫెక్ట్
### తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు...




ఆగ్నేయ బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.ఈ నెల 21వ తేదీన బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించారు. అల్పపీడనం ప్రభావంతో ఈ నెల 22వ తేదీ నుంచి ఏపీలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపారు. తెలంగాణలో పలు జిల్లాలకు వర్షసూచన ఉందని పేర్కొన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు.తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షాలు.తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఇవాళ(ఆదివారం) వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి నల్గొండ, ఉమ్మడి వరంగల్, ఉమ్మడి మెదక్, ఉమ్మడి నిజామాబాద్, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లో వానలు కురుస్తాయని వెల్లడించారు. పలు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని తెలిపారు. వీటితో పాటు సోమవారం తెలంగాణలో తేలికపాటి వర్షాలు పడతాయని వివరించారు. గంటకు 40 కిలోమీటర్ల వేగంతో వర్షాలు కురుస్తాయని పేర్కొన్నారు. వర్షాల నేపథ్యంలో మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని హెచ్చరించారు. చెట్ల కింద ప్రజలు నిలబడవద్దని సూచించారు హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు.

## వైన్స్ అప్లికేషన్లు లక్ష లోపే!
## సర్కార్‌కు కోట్ల ఆదాయం




తెలంగాణా లో ఈ సారి వైన్స్ అప్లికేషన్లు తగ్గాయి. 2023లో 1.31 లక్షల దరఖాస్తులు రాగా, ఈసారి లక్ష లోపే వచ్చాయి. రాష్ట్రంలోని 2,620 మద్యం దుకాణాలకు గత నెల 26 నుంచి ఈ నెల 18 వరకు అప్లికేషన్లు తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా శనివారం రాత్రి 11 గంటల వరకు 86 వేల అప్లికేషన్లు వచ్చాయి. అయితే ఇంకా చాలామంది అప్లికేషన్లు ఇచ్చేందుకు క్యూ లైన్లో ఉండటంతో ఈ సంఖ్య మరింత పెరుగుతుందని అధికారులు తెలిపారు. దాదాపు 90 వేల నుంచి 95 వేల వరకు అప్లికేషన్లు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఒకవేళ 90 వేల పైన అప్లికేషన్లు దాటితే ప్రభుత్వ ఖజానాకు దరఖాస్తుల ద్వారానే రూ. 2,700 కోట్ల ఆదాయం సమకూరుతుంది. ఒక్కో వైన్స్?కు వందల్లో అప్లికేషన్లు వచ్చాయి.కూడబలుక్కుని అప్లికేషన్లు..ఎలాగైనా వైన్స్ ను దక్కించుకోవాలని భావించిన కొందరు.. వారి ప్రాంతాల్లో 10 మంది కలిసి రెండు, మూడు మద్యం దుకాణాలకు అప్లికేషన్లు సమర్పించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు వారి దగ్గరి బంధువులతో ఎక్కువ అప్లికేషన్లు వేయించారు. రియల్టర్లు.. ఇప్పటికే వైన్స్?లు నిర్వహిస్తున్నోళ్లు కూడా రకరకాలుగా అప్లికేషన్లు వేశారు. ఎక్కడో ఒక చోట తమకు అదృష్టం కలిసిరాకపోతుందా అని భావించి చాలామంది రెండు, మూడు అప్లికేషన్లు వేశారు. 27న లక్కీ డ్రా..ఈ నెల 27న లాటరీ పద్ధతిలో దుకాణాలు కేటాయించనున్నారు. 2025 డిసెంబర్ 1 నుంచి 2027 నవంబర్ 30 వరకు రెండేండ్ల కాలానికి ఎక్సైజ్ శాఖ కొత్త లైసెన్సులు జారీ చేయనుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2,620 దుకాణాల్లో గౌడ్స్‌కు 393, ఎస్సీలకు 262, ఎస్టీలకు 131 చొప్పున కేటాయించారు. వైన్స్?దక్కించుకున్నోళ్లు ఈ నెల 25 వరకు లైసెన్స్ ఫీజులో ఫస్ట్ ఇన్ స్టాల్ మెంట్ చెల్లించాల్సి ఉంటుంది. నవంబర్?30 నుంచి కొత్త దుకాణాలకు స్టాక్ రిలీజ్ చేస్తారు. డిసెంబర్ ఒకటి నుంచి కొత్త దుకాణాలు అందుబాటులోకి వస్తాయని ఇప్పటికే ఎక్సైజ్? శాఖ స్పష్టం చేసింది.

## అధికారిక లాంఛనాలతో
## కానిస్టేబుల్ అంత్యక్రియలు



శుక్రవారం బాబన్‌సాబ్ పహాడ్ వద్ద కెనల్ కట్ట ప్రాంతంలో రియాజ్‌ను పట్టుకునేందుకు కాని స్టేబుల్ ప్రయత్నం చేశాడు. కెనాల్ కాల్వ గుండా పారిపోతున్న రియాజ్‌ను వెంబడించి పట్టుకున్నాడు. అనంతరం తన బైక్‌పై సీసీఎస్ ఎస్సై విఠల్ ఆధ్వర్యంలో అరెస్టు చేసి బైట్కక్‌పై తీసుకువస్తున్నారు. ఈ సందర్భంలోనే రియాజ్ కానిస్టేబుల్‌ను పొడిచి హత్య చేశారు. నిందితుడు రియాజ్ సెల్‌ఫోన్ వదిలేసి మరో బైక్‌ను దొంగిలించి పారిపోయినాడు.అంత్యక్రియలో పాల్గొన్న ఐజీ, సీపీ: కానిస్టేబుల్ ప్రమోద్ అంత్యక్రియలు నగరంలో శనివారం అధికారిక లాంఛనాలతో పూర్తయ్యాయి. స్థానిక రైల్వే కమాన్ ప్రాంతంలోని బ్యాంకు కాలనీలోని ఆయన నివాసం నుంచి శవ యాత్ర ప్రారంభమైంది. ఈ అంత్యక్రియలకు మల్టీజోన్- 1 నార్త్ తెలంగాణ ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి, సీపీ సాయి చైత న్య, పోలీస్ అధికారులు హాజరయ్యారు. ప్రమోద్ కుటుంబానికి అండగా ఉంటామని సీపీ పేర్కొన్నారు. ప్రమోద్ పార్థీవ దేహానికి నివాళులు అర్పించారు. శవ యాత్రలో పాడె మోశారు. ఈ సందర్భంగా ఐజీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నిందితుడు రియాజున్ త్వరలోనే పట్టుకుంటామన్నారు. శాంతి భద్రతల విషయంలో ఉపేక్షించబోమన్నారు. కానిస్టేబుల్ హత్య కేసు నిందితుడు రియాజ్ దొరికాడు...రాష్ట్రంలో సంచలనం సృష్టించిన కానిస్టేబుల్ ప్రమోద్‌ను హత్య కేసు నిందితుడు దొరికినట్లు నిజామాబాద్ సీపీ చైతన్య అధికారిక ప్రకటన విడుదల చేశారు.నిందితుడు రియాజ్‌ను పోలీసులు ఎన్‌కౌంటర్ చేశారంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. నిందితుడిపై ఎలాంటి కాల్పులు జరపలేదని స్పష్టం చేశారు. ఈ మేరకు నిజామాబాద్ పోలీసు కార్యాలయం అధికారిక ప్రకటన చేసింది.

## బజరంగ్దళ్ తెలంగాణ రాష్ట్ర సంయోజక్ రామప్ప దేవాలయ సందర్శన



**వెంకటాపూర్: అక్టోబర్ 19 మన వార్త ప్రతినిధి** ప్రముఖ ప్రసిద్ధిగాంచిన ప్రపంచ వారసత్వ సంపద దక్కించుకున్న రామప్ప దేవాలయాన్ని తెలంగాణ రాష్ట్ర బజరంగ్దళ్ సంయోజక్ శివరాం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా శివరాం మాట్లాడుతూ ములుగు జిల్లాలో బజరంగ్దళ్ మరింత బలపడాలని యువకుల్లో చైతన్యం రావాలని హైందవ ధర్మం ఎల్లవేళలా బజరంగ్దళ్ పనిచేస్తుంది అని అదే విధముగా ప్రాంతంలో జరుగుతున్నటువంటి మతమార్పుల విషయాల గురించి మాట్లాడుతూ భవిష్యత్తులో రామప్ప దేవాలయంలో ఇంకా సందర్శకులు పెరుగుతూ ఉంటారు కాబట్టి ములుగులో అత్యధికంగా మతమార్పులు జరగకుండా అడ్డుకునే విధంగా బజరంగ్దళ్ ఏర్పాటు చేస్తామని కోరాడు.

## మాడ్గీ ఆర్టీఏ చెక్ పోస్ట్ పై ఏసీబీ దాడులు...

**–లెక్కల్లో లేని 42,300 రూపాయలు సీజ్...**

**జహీరాబాద్, అక్టోబర్ 19 (మన వార్త):** మాడ్గీ ఆర్టీఏ చెక్ పోస్ట్ పై ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి లెక్కల్లో లేని (42,300:00) నలభై రెండు వేల మూడు వందల రూపాయలను స్వాధీనం చేసుకున్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం మాడ్గీ శివారు జాతీయ రహదారి 65 పై ఉన్న ఆర్టీఏ చెక్ పోస్ట్ అధికారులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని, చెక్ పోస్ట్ కార్యాలయంలో తనిఖీలు చేపట్టాలని రాష్ట్ర డిజిపి సూచనల మేరకు దాడులు నిర్వహించినట్లు ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ మీడియాకు తెలిపారు. తనిఖీల్లో లెక్కల్లో లేని డబ్బులను సీజ్ చేశామని, విధుల్లో ఉన్న ఏ ఎంవిఐ కిరణ్ తన డ్రైవర్ తో వాహనాల డ్రైవర్ ల వద్ద ఓవర్ లోడ్ పేరుతో అక్రమ వసూళ్లు చేయిస్తున్నారన్నారు. వాహనాలపై చట్ట పరమైన చర్యలు తీసుకోకుండా, సొంతంగా అక్రమ వసూళ్లకు పాల్పడుతూ, కార్యాలయం అధికారులు ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు హాజరు వేసుకుంటూ, అక్రమాలకు పాల్పడుతున్నట్లు విచారణలో తేలిందని ఏసీబీ అధికారి పేర్కొన్నారు. చెక్ పోస్టులో జరుగుతున్న అక్రమాలను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి చట్ట పరమైన తగు చర్యలు తీసుకుంటామని ఏసీబీ డీఎస్పీ స్పష్టం చేశారు.




# విద్యపై రాజీ లేదు...

**–నాణ్యమైన విద్యను అందించడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం...**

**–డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ...**

**మధిర,అక్టోబర్ 19(మన వార్త):**నిర్మాణ దశలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణంలో ఎక్కడ రాజీ పడవద్దని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులకు సూచించారు.ఆదివారం మధిర నియోజకవర్గం బోనకల్ మండలం లక్ష్మీపురం గ్రామంలో స్కూల్ నిర్మాణ పనులను డిప్యూటీ సీఎం పరిశీలించారు.యంగ్ ఇండియా స్కూల్ ను అనుసంధానం చేస్తూ నిర్మించే రహదారులపై అధికారులతో చర్చించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.యంగ్ ఇండియా స్కూల్ కోసం సూచించిన ప్లాన్ ప్రకారం నిర్మాణాలు జరగాలని అన్ని వసతులతో కూడిన సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు.నిర్మాణం కోసం ఉపయోగించే మెటీరియల్ విషయంలో కూడా ఎక్కడ రాజీ పడొద్దని చెప్పారు.నిర్మాణ పనుల్లో మరింత వేగాన్ని పెంచాలని అందుకు అవసరమైన కూలీలను వెంటనే ఏర్పాటు చేసుకోవాలని గుత్తేదారులకు సూచించారు.యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణ దశలో ఉన్న పునాదులను దగ్గరుండి పరిశీలన చేశారు.ఈ సందర్భంగా యంగ్ ఇండియా స్కూల్ కన్ స్ట్రక్షన్ ప్లాన్ ని పరిశీలన చేశారు.నిర్మాణ దశలో ఉన్న పాఠశాల ప్రాంగణాన్ని కలిగి తిరుగుతూ అధికారులతో కలిసి పరిశీలన చేశారు.విద్య అనేది భవిష్యత్తు తరాలకు మనం అందించే ఒక అతిపెద్ద ఆస్తి అని చెప్పారు.తెలంగాణ బిడ్డలకు అంతర్జాతీయ స్థాయిలో నాణ్యమైన విద్యను అందించాలని సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ పాఠశాలలకు శ్రీకారం చుట్టింది.విద్య విషయంలో ప్రజా ప్రభుత్వం ఎక్కడ రాజీ పడబోదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.



## విశ్వహిందూ పరిషత్ నూతన కమిటీ ఏర్పాటు

**వెంకటాపూర్ రామప్ప అక్టోబర్ 19 మన వార్త ప్రతినిధి** వెంకటపూర్: విశ్వాహిందూ పరిషత్ నూతన కమిటీ ములుగు భూపాలపల్లి రెండు జిల్లాల అధ్యక్షులు దేవరాయలు వారి అనుమతి తో ములుగు జిల్లా బజరంగ్దళ్ సంయోజక్ ప్రవీణ్ మరియు సహా సంయోజక్ రాజశేఖర్ వారి ఆధ్వర్యంలో వెంకటాపూర్ విశ్వహిందూ పరిషత్ నూతన కమిటీ ఆవిర్భవించడం జరిగింది. అధ్యక్షులుగా పిడిసిల్ల శివకుమార్ ఆచార్యులు ఉపాధ్యక్షులుగా పబ్బ శివరాజ్ ఉప్పుల వినయ్ కుమార్ బజరంగ్దళ్ సంయోజక్ శ్రీమంతుల వివేక్ కార్యదర్శి కస్తూరి సాయిరాం సహాయ కార్యదర్శి వావిళ్ళ సాయికుమార్ సత్సంగ్ ప్రముఖ కాసాగని రాజు సహా సంయోజక్ నక్క సాయి తేజ సహ ప్రముఖ భయ్యా శ్రావణ్ గో సంరక్ష గోగు సందీప్ గా కమిటీ నిర్ణయించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో నూతనంగా ఎంపికైన అధ్యక్షులు శివకుమార్ ఆచార్యులు మాట్లాడుతూ మండలంలో సనాతన ధర్మ పరిరక్షణకై హిందువులకు అవగాహన కల్పిస్తూ ధర్మ రక్షణ గో సంరక్షణ కార్యక్రమాలు అక్రమంగా తరలిస్తున్నటువంటి గోవులను అడ్డుకోవడం అదేవిధంగా ప్రతి గ్రామాలలో యువకులు చైతన్యవంతులుగా మారి ధర్మ పరిరక్షణకై దోహదపడవలసిందిగా కోరారు



## భద్రాచలంలో లయన్స్ క్లబ్ వికాస్ తరంగిణి ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

**భద్రాచలం టౌన్, అక్టోబర్ 19, ( మన వార్త ప్రతినిధి)** లయన్స్ క్లబ్ వికాస్ తరంగిణి సేవలు మరువలేనివి – ఎమ్.ఎల్.ఏ. డాక్టర్ తెల్లం వెంకటరావు స్థానిక లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం వికాస్ తరంగిణి భద్రాచలం శాఖ సంయుక్త ఆధ్వర్యంలో కొత్త కాలనీలోఆదివారం ఉదయం 8 గంటలకు మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రజల ఆరోగ్య పరిరక్షణ అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని పేర్కొన్నారు. ప్రస్తుతం సీజన్ వ్యాధులు విస్తరిస్తున్న కారణంగా ఊపిరితిత్తి, జ్వరం, అలెర్జీ వంటి సమస్యలు ఎక్కువవుతున్నాయని, ఇలాంటి వైద్య శిబిరాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. కొత్త కాలనీ మరియు అశోక్ నగర్ ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని వైద్యుల సలహాలు, సేవలను పొందాలని సూచించారు. శిబిరంలో పలువురు నిపుణ వైద్యులు సేవలందించారు. పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ పి. రాజశేఖర్, జనరల్ వైద్య నిపుణుడు డాక్టర్ అక్కినేని లోకేష్, మహిళా వైద్య నిపుణురాలు డాక్టర్ శ్రీక్రాంతి, జనరల్ వైద్య నిపుణురాలు డాక్టర్ తేజస్విని పాల్గొని వివిధ రకాల వ్యాధులతో వచ్చిన ప్రజలకు వైద్య సలహాలు, పరీక్షలు నిర్వహించారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ ఆరోగ్య సమస్యలను వైద్యుల దృష్టికి తీసుకువచ్చి ఉచిత మందులు, సూచనలు పొందారు. ముఖ్యంగా సాధారణ రోగాలు, రక్తపోటు, మధుమేహం, పిల్లల వ్యాధులు, మహిళా సమస్యలపై వైద్యులు విపులంగా పరిశీలించారు. కార్యక్రమ విజయవంతానికి లయన్స్ క్లబ్ అధ్యక్షులు కమల రాజశేఖర్, కార్యదర్శి సిద్ధారెడ్డి, వికాస్ తరంగిణి అధ్యక్షులు వెంకటాచారి, సభ్యులు మరియు స్వచ్ఛంద కార్యకర్తలు కృషి చేశారు. క్లబ్ సభ్యులు ప్రజలకు వైద్య సేవలను అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు లయన్స్ క్లబ్ సభ్యులు, వికాస్ తరంగిణి సభ్యులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. కొత్త కాలనీ ప్రజలు ఈ ప్రయత్నానికి సంతోషం వ్యక్తం చేస్తూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.




# మద్యం దరఖాస్తులు గడువు పొడిగింపు...



**మధిర,అక్టోబర్ 19 (మన వార్త ):**తెలంగాణలో కొత్త మద్యం దుకాణాల లైసెన్స్‌ల దరఖాస్తు గడువును అక్టోబర్ 23 వరకు పొడిగించారు.బ్యాంకులు పనిచేయకపోవడంతో డీడీలు సమర్పించడంలో ఇబ్బందులు ఎదురు కాగా..వ్యాపారుల వినతులను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు.దీంతో లక్కీ డ్రా అక్టోబర్ 27కి వాయిదా పడింది.ఈ మేరకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ హరికిరణ్ ఈనెల 27న కలెక్టర్ల సమక్షంలో మద్యం షాపులకు డ్రాలు తీయనున్నట్లు పేర్కొన్నారు.

# జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు...



**–యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు....**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి** దీపావళి పండుగను పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆదివారం రోజున జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులందరితో కలిసి , జిల్లా ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని , జీవితాల్లో సరికొత్త వెలుగులు చీకట్లు తొలగి , చిరు దివ్వెల వెలుగుల వలె అనునిత్యం సుఖ సంతోషాలు వెలసిల్లాలని వారు ఆకాంక్షించారు. చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు ఎంతో ఉత్సాహంగా నిర్వహించుకునే దీపావళి పండుగను ప్రమాదాలకు ఆస్కారం లేకుండా తగిన జాగ్రత్తలు పాటిస్తూ, ఇంటిల్లిపాది ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నాను.

## ఆలేరు నియోజకవర్గ ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు...



**–ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి** దీపావళి పండుగను పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య ఆదివారం రోజున జిల్లా ప్రజలకు , ఆలేరు నియోజకవర్గ ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులందరితో కలిసి , జిల్లా ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని , జీవితాల్లో సరికొత్త వెలుగులు చీకట్లు తొలగి , చిరు దివ్వెల వెలుగుల వలె అనునిత్యం సుఖ సంతోషాలు వెలసిల్లాలని వారు ఆకాంక్షించారు. చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు ఎంతో ఉత్సాహంగా , సంతోషంగా నిర్వహించుకునే దీపావళి పండుగను ప్రమాదాలకు ఆస్కారం లేకుండా చిన్నపిల్లల పట్ల తగిన జాగ్రత్తలు పాటిస్తూ, ఇంటిల్లిపాది ఆనందంగా జరుపుకోవాలని బీర్ల ఆయిలయ్య ఆకాంక్షించారు.

## భువనగిరి నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు...



**–భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి** దీపావళి పండుగను పురస్కరించుకొని భువనగిరి నియోజకవర్గంలోని నాలుగు మండలాల ప్రజలకు ఆదివారం రోజున భువనగిరి పట్టణ , నియోజకవర్గ ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులందరితో కలిసి , నియోజకవర్గ ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని , ప్రజల జీవితాల్లో సరికొత్త వెలుగులు వెలిగి చీకట్లు తొలగి , చిరు దివ్వెల వెలుగుల వలె అనునిత్యం సుఖ సంతోషాలతో వెలసిల్లాలని అనిల్ కుమార్ రెడ్డి ఆకాంక్షించారు. చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు ఎంతో ఉత్సాహంగా , సంతోషంగా నిర్వహించుకునే దీపావళి పండుగను ప్రమాదాలకు ఆస్కారం లేకుండా చిన్నపిల్లల పట్ల తగిన జాగ్రత్తలు పాటిస్తూ, ఇంటిల్లిపాది ఆనందంగా జరుపుకోవాలని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆకాంక్షించారు.

## డిసిసి ఎన్నిక పై భువనగిరి నియోజకవర్గ స్థాయి సమావేశం...

**–అందరి అభిప్రాయ సేకరణ తర్వాతే డిసిసి అధ్యక్షుని ఎన్నిక...**

**–ఓడిశా మాజీ మంత్రి ఏఐసీసీ పర్యవేక్షకులు శరత్ రౌత్...**

**–భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక బైపాస్ రోడ్డులో గల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం రోజు యాదాద్రి జిల్లా డీసీసీ అధ్యక్షుడి ఎన్నిక పై అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని ఆదివారం రోజు నిర్వహించారు. ఉ సమావేశానికి ఓడిశా రాష్ట్ర మాజీ మంత్రి ఏఐసీసీ పర్యవేక్షకులు శరత్ రౌత్ , భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , డీసీసీ అధ్యక్షుడు ఆండెం సంజీవరెడ్డి , సత్తుపల్లి శాసనసభ్యులు రాగమయి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గంలో ఉన్న ప్రతి మండల నాయకులతో పర్యవేక్షకులు శరత్ రౌత్ ముఖాముఖిగా అభిప్రాయం సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అభిప్రాయం మేరకు డీసీసీ అధ్యక్షుడి ఎంపిక చేయనున్నట్లు ఒడిశా మాజీ మంత్రి ఏఐసీసీ పర్యవేక్షకులు శరత్ రౌత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ , డిసిసి అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి , భువనగిరి నియోజకవర్గంలోని నాలుగు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి...



**చిన్న శంకరం పేట అక్టోబర్ 19( మన వార్త ప్రతినిధి )**
చిన్న శంకరంపేట మండలం కామారం గ్రామ శివారులో ఈనెల 18వ తేదీన వడ్ల లోడుతో ఉన్న ట్రాక్టర్ను డ్రైవర్ స్వామి నిర్లక్ష్యంగా నడపడంతో అదే గ్రామానికి చెందిన ఇందూరి సాలమ్మ(50) అనే వ్యక్తిని ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఈనెల 19వ తేదీ రాత్రి మరణించినట్లు భర్త సిద్దయ్య పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు, భర్త ఫిర్యాదు మేరకు చిన్న శంకరంపేట ఎస్సై నారాయణ గౌడ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## చీకటిని పారద్రోలే వెలుగుల పండుగ దీపావళి...



**-దీపాల కాంతులవలె ప్రతి ఇంటా వెలుగులు నిండాలి...**
**-ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు...**
**-జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేస్ చిస్తి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి** చీకటిని పారద్రోలే వెలుగుల పండుగ దీపావళి అని.. దీపాల కాంతులవలె తెలంగాణలోని ప్రతి ఇంటా వెలుగులు నిండాలని ఆకాంక్షిస్తూ దీపావళి పండుగ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపు కుంటామన్నారు. చీకటిని పారద్రోలే వెలుగుల పండుగతో తెలంగాణ లోనూ చీకట్లు తొలగి మళ్లీ అభివృద్ధితో వెల్లి విరియాలన్నారు. అగ్ని కొలువైన దీపాల వెలుగులు మనలో అజ్ఞానాంధకారాన్ని తొలగించి , చైతన్యాన్ని రగిలించాలన్నారు. అలాగే బాణసంచా పేల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని.. చిన్నపిల్లలను బాణాసంచాకు దూరంగా ఉంచాలని అవేస్ చిస్తి సూచించారు.

## బాణసంచా విక్రయానికి అనుమతులు తప్పనిసరి...



**కోహెడ అక్టోబర్ 19( మన వార్త ప్రతినిది)**
ప్రభుత్వ అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా టపాకాయలు విక్రయిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సిద్దిపేట జిల్లా కోహెడ మండల ఎస్సై, పి. అభిలాష్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ దీపావళి పండుగ నేపథ్యంలో మండలంలో ఎక్కడైనా అనుమతులు లేకుండా ఇంటి వద్ద కానీ దుకాణ షాపుల్లో కానీ ఫైర్ క్రాకర్స్ నిలువలు ఉంచినా, లేదా విక్రయించిన కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనకు విరుద్దంగా ఎవరైనా దుకాణాలు ఏర్పాటు చేసి బాణ సంచాలు విక్రయిస్తే అటువంటి వారి మీద చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలో ఎవరైనా అక్రమంగా టపాసులు అమ్మకాలు జరిపితే వెంటనే పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలన్నారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్సై అభిలాష్ తెలిపారు.

## అనంతగిరి నూతన ప్రెస్ క్లబ్ ఎన్నిక...

**-అధ్యక్షుడిగా గుడిమెట్ల రామకృష్ణ,ప్రధాన కార్యదర్శిగా ఇరుగు వెంకటేశ్వర్లు...**
**-అనంతగిరి మండల చరిత్రలో అధ్యక్షునిగా వరుసగా మూడోసారి ఎన్నిక...**

**అనంతగిరి అక్టోబర్ 19(మన వార్త ప్రతినిధి)** జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతామని నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడిమెట్ల రామకృష్ణ,ప్రధాన కార్యదర్శి ఇరుగు వెంకటేశ్వర్లు అన్నారు.ఆదివారం



జర్నలిస్టుల సంఘం యూనియన్ నాయకులు,జిల్లా మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ ఆదేశాలతో,టియుడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ కోదాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొలిచలం నరేష్ సూచనలతో మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో క్లబ్ సభ్యులు ఏకగ్రీవంగా రామకృష్ణ,వెంకటేశ్వర్లకు మద్దతు తెలిపారు.వరుసగా మూడోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన రామకృష్ణకు,రెండవసారి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన వెంకటేశ్వర్లకు సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారిరువురూ మాట్లాడుతూ...సమాజ సేవలో నాలుగో స్తంభంగా పిలువబడే జర్నలిస్టుల సేవలను గుర్తించాలని నిత్యం వార్తా సేకరణతో ప్రజలకు అవగాహన కల్పించి వారిని మేల్కొల్పే విధంగా జర్నలిస్టులు వ్యవహరిస్తున్న తీరు అమోఘం అని అన్నారు.అలాంటి జర్నలిస్టులను ప్రభుత్వం గుర్తించి వారి సమస్యలను పరిష్కరించే దిశగా పాటుపడాలని కోరారు.నూతనంగా ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్ తమ సమస్యలపై నిత్యం పోరాటం చేస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కొలిచలం శ్రీను,బూరా సత్యనారాయణ,మట్టపల్లి ఉపేందర్,గద్దె రాంబాబు,బెల్లంకొండ సతీష్, బానోత్ రవి,శ్రీరామ్ రవి,కొలిచలం హరిబాబు పాల్గొన్నారు.

## వీకే కోల్ మైన్ పరిశీలించిన డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు

**-సమయానికి మట్టి తొలగింపు పనులు పూర్తి చేయాలని సూచనలు...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 19 (మన వార్త ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 19: సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ డైరెక్టర్ (ప్లానింగ్ & ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు కొత్తగూడెం



ఏరియాలోని వీకే కోల్ మైన్ను సందర్శించారు. వ్యూ పాయింట్ వద్ద ఓపెన్ క్యాస్ట్లో జరుగుతున్న మట్టి తొలగింపు పనులను పరిశీలించి, కాంట్రాక్టర్కి నిర్ణీత సమయంలో బొగ్గు ఉత్పత్తి కోసం అవసరమైన మట్టి తొలగింపు పనులు పూర్తిచేయాలని సూచించారు.ఓబీ డంపులు, హాలర్ రోడ్లలో భద్రతా నియమాలను పాటిస్తూ పనులు నిర్వహించాలన్నారు. అనంతరం కోల్ డిస్పాచ్ ఏర్పాట్లు, ప్రస్తుత స్థితిపై సమీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఉత్పత్తి, డిస్పాచ్ వివరాలను వివరించారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం. శ్రీ రమేష్, మేనేజర్ రామచంద్ర మురళి, కాంట్రాక్ట్ మేనేజర్ కిషోర్తో పాటు అధికారులు పాల్గొన్నారు.

## మూలమలుపులో ముప్పు రోడ్డుకి కోత లోతైన గుంతలో ప్రాణాలు బలికావచ్చు

**-సీతంపేట రహదారిపై నిర్లక్ష్యపు నిర్మాణం అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల్లో ఆగ్రహం...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అక్టోబర్ 19 (మనవార్త ప్రతినిధి):** సుజాతనగర్ మండలం పరిధిలో సీతంపేటకు వెళ్లే ప్రధాన



రహదారిలోని వివిఆర్ వెంచర్ దగ్గర మూలమలుపు వద్ద రహదారి కోతకు గురై లోతైన గుంత ఏర్పడింది. ఈ మార్గంలో ప్రతిరోజూ వందలాది ద్విచక్ర, త్రిచక్ర వాహనాలు సంచరిస్తుండగా, ఆ గుంతను గమనించకపోతే ప్రాణాలు ప్రమాదంలో పడే అవకాశం ఉందని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రోడ్డు భాగం కుంగిపోవడంతో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారింది. గత ఏడాది నిర్మించిన ఈ బ్రిడ్జి మరియు రహదారి నిర్మాణం నాణ్యత లేకుండా, బుంగ నిర్మాణం లేకుండా హడావుడిగా పూర్తిచేయడమే ఈ పరిస్థితికి కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఈ రహదారి ద్వారా సుజాతనగర్, సీతంపేట, బంజర సీతంపేట, రెడ్డిపాలెం, కోమటపల్లి, నిమ్మలగూడెం, మంగ్రితండా, లక్ష్మీదేవిపల్లి, గరీంపేట, రామవరం గ్రామాల ప్రజలు ప్రతిరోజూ రాకపోకలు సాగిస్తున్నారు.రోడ్డు బలహీనతకు వాగులో ఇసుక అక్రమ రవాణానే కారణమని ప్రజలు చెబుతున్నారు. వర్షాల ముందు వాగులో జేసీబీలతో ఇసుక తవ్వి, పదుల సంఖ్యలో ట్రాక్టర్లు రాత్రింబగళ్లు తిరగడం వల్ల రహదారి బలహీనమై, చివరికి కోతకు గురై లోతైన గుంతలు ఏర్పడ్డాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని గుంతలను పూడ్చి రహదారిని మరమ్మతు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల ప్రాణాలతో ఆటలాడే నిర్లక్ష్యాన్ని ఆపాలని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

## దీపావళి ఆనందంగా జరుపుకోవాలి...

**-కంటి వైద్య నిపుణులు డాక్టర్ శ్రీనివాస రెడ్డి...**



**జమ్మికుంట, అక్టోబర్ 19( మన వార్త ప్రతినిధి):** దివ్య కాంతులతో జరుపుకునే పండుగ దీపావళి,దీపావళి అంటేనే చిన్నపిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు ఎంతో ఆనందంగా జరుపుకునే పండుగ, ఆనందంగా దీపావళి జరుపుకోవాలంటే టపాసులతో జాగ్రత్తగా ఉండాలి,దీపావళి అందరి ఇళ్లలో ఆనంద కేళీ కావాలంటే పలు జాగ్రత్తలు తప్పనిసరి పాటించాలని ప్రముఖ నేత్ర వైద్యనిపుణులు డాక్టర్ చిట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. దీపావళి పండుగ సమయంలో టపాసుల కారణంగా కంటి ప్రమాదాలకు గురై తమ వద్దకు వస్తుంటారని, ఎక్కువగా పిల్లలు బాబుల కారణాలకు గురవుతున్నారని తెలిపారు. దీపావళి వేళ టపాసులు కాల్చే సమయంలో అప్రమత్తతతో పాటు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. టపాసులు కాల్చేటప్పుడు కంటి డాక్టర్ల సూచన ప్రకారం కళ్ళకు రక్షణగా ఉండే రక్షణ కళ్ళజోడు ధరించాలి, బాణాసంచా కాల్చేటప్పుడు కళ్ళను కప్పి ఉంచాలి. వేడి తగలకుండా చూసుకోవాలి, ఒకవేళ ప్రమాదవశాత్తు గాయం అయితే కంటిని శుభ్రమైన నీటితో శుభ్రం చేసి వెంటనే కంటి డాక్టర్ ను సంప్రదించాలని అన్నారు.




**తీసుకోవాల్సిన జాగ్రత్తలు...**బాణసంచా కాల్చేటప్పుడు కంటికి రక్షణగా కళ్ళజోడు తప్పనిసరిగా ధరించాలి, టపాసులు కాలుస్తున్నప్పుడు పేలిన తర్వాత వేడి తగలకుండా వీలైనంత దూరంగా ఉండాలి. పిల్లలు టపాసులు కాల్చేటప్పుడు పెద్దలు తప్పనిసరిగా పర్యవేక్షించాలి. టపాసులు కాల్చేటప్పుడు చేతికి పొడవైన అగర్బత్తి ఉపయోగించడం వలన సురక్షితమైన దూరం పెరుగుతుంది. కాలిపోని లేదా పేలని టపాసులను వంగి చూడటం వంటివి చేయకూడదు. బాణాసంచా కాల్చడానికి బహిరంగ స్థలాలను మాత్రమే ఎంచుకోవాలన్నారు. టపాసులు చేతితో పట్టుకుని వెలిగించకూడదు వెలిగించేటప్పుడు వాటిపై వంగి చూడకూడదు. వాటికి దూరంగా ఉండి వెలిగించాలి. టపాసులు కాల్చేటప్పుడు మందంగా ఉండే నూలు దుస్తులు ధరించాలి.శక్తివంతమైన పేలుడు వస్తువులకు దూరంగా ఉండాలి.మానవాళికి హాని కలిగించే వాతావరణ కాలుష్యానికి పండుగ వేడుకలు కారణం కాకూడదు. దీపావళి పండుగను సాంప్రదాయ పద్ధతులు సరదాగా ఆనందంగా గడపాలని సూచించారు.

## ప్రజల జీవితాల్లో దీపావళి వెలుగులు నింపాలి : జిల్లా కలెక్టర్ జితేష్.వి. పాటిల్




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 19(మన వార్త ప్రతినిధి)**
ప్రజల జీవితాల్లో దీపావళి పండుగ కోటి కాంతులు నింపాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకాంక్షించారు. చీకటి మీద వెలుగు, చెడు మీద మంచి, దుష్ట శక్తుల మీద దైవశక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.పండుగను కుటుంబ సభ్యులతో సంతోషభరితంగా, ఆనందోత్సవాలతో జరుపుకోవాలని సూచించారు. టపాసులు కాల్చేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా చిన్నపిల్లలు బాణాసంచా కాల్చేటప్పుడు తల్లిదండ్రులు తప్పనిసరిగా పర్యవేక్షణ చేయాలని ఆయన సూచించారు. సురక్షితమైన పద్ధతుల్లో పండుగను జరుపుకోవడంతోపాటు ప్రమాదాలను నివారించుకోవాలని, పర్యావరణానికి హాని కలిగించే టపాసులు ఉపయోగించకుండా హరితదీపావళి జరుపుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## జూదరులపై కేసు నమోదు చేసిన ఎస్ఐ సుజిత్



**జహీరాబాద్, అక్టోబర్ 19 (మన వార్త):** పేకాట ఆడుతున్న నలుగురిపై కేసు నమోదు చేసినట్లు హద్నూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ దోమ సుజిత్ పత్రికా ప్రకటనలో తెలిపారు. జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండల రేజింతల్ గ్రామంలోని అంజిరెడ్డి వ్యవసాయ పొలంలో పేకాట ఆడుతున్నట్లు నమ్మదగిన సమాచారం రావడంతో ఎస్ఐ సుజిత్ తన సిబ్బంది అయిన కానిస్టేబుల్ మహేష్, సాయికుమార్, మోహన్ లతో కలిసి పేకాట స్థావరం పై దాడి చేశారు. పేకాట ఆడుతున్న నలుగురి పై కేసు నమోదుచేసి, (15690:00) పదిహేను వేల ఆరు వందల తొంబై రూపాయలను, 52 పేకాట ముక్కలను స్వాదీనం చేసుకున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## సమాజ సేవలో ఎల్డర్స్ రిక్రియేషన్ సొసైటీ...

**-విద్యా , వైద్యం,క్రీడా ,సాంస్కృతిక రంగాల్లో సొసైటీ భాగస్వామ్యం...**
**-సభ్యుల గౌరవం పెంచే విధంగా సొసైటీ కార్యవర్గం కృషి అధ్యక్షుడు డా. రామారావు...**
**-ఎల్డర్స్ రిక్రియేషన్స్ సొసైటీ వార్షిక జనరల్ బాడీ సమావేశం...**

**కోదాడ అక్టోబర్ 19(మన వార్త ప్రతినిధి)** సమాజ సేవలో కోదాడ ఎల్డర్స్ రిక్రియేషన్ సొసైటీ భాగస్వామ్యం అవుతుందని సొసైటీ




అధ్యక్షుడు డాక్టర్ ఏటుకూరి రామారావు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని ఎల్డర్స్ రిక్రియేషన్ క్లబ్ లో నిర్వహించిన వార్షిక జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యా, వైద్యం, క్రీడా సాంస్కృతిక రంగాల్లో అభివృద్ధికి సొసైటీ సహకారం అందిస్తుంది అన్నారు. విజ్ఞానం, వినోదం, ఆనందం, ఆరోగ్యం అంశాలే సొసైటీ కి ప్రధాన సూచికలు అన్నారు. సమాజంలో సభ్యుల గౌరవాన్ని పెంచే విధంగా ఎల్డర్స్ రిక్రియేషన్ సొసైటీ కృషి చేస్తుందన్నారు వార్షిక జనరల్ బాడీ సమావేశంలో కార్యదర్శి నివేదికను చదివి వినిపించగా సభ్యులందరూ చప్పట్లతో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన సలహాదారు డాక్టర్ జాస్తి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చిన్నపరెడ్డి, ఉపాధ్యక్షులు ఆవుల రామారావు, రామినేని శ్రీనివాసరావు, కోశాధికారి తోట రంగారావు, జాయింట్ సెక్రెటరీ ఎండి జాకీర్, ఇమ్మడి రమేష్, ఈసీ మెంబర్లు పెదనాటి వెంకటేశ్వరరావు, తుమాటి సురేష్ రెడ్డి, మాదాల శ్రీధర్, కనగాల బ్రహ్మయ్య, రిటైర్డ్ డిటి రమణ రావు, పారా సీతయ్య, డాక్టర్ అశోక్ కుమార్,చంద్రశేఖర్, సట్టు నాగేశ్వరరావు, గంధం బంగారు తదితర కోర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కురుమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా ప్రభుత్వ విప్...



**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య...**

**-రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులుగా క్యామ మల్లేశం...**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి** హైదరాబాద్ నాగోల్ లోని బీరప్ప ఫంక్షన్ హాల్లో ఆదివారం రోజు తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కురుమ సంఘం ట్రస్టు చైర్మన్ ఎగ్గే మల్లేశం , ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య , క్యామ మల్లేశం పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కురుమల అభివృద్ధి , పలు అంశాల పై చర్చించారు. ఆ తర్వాత కురుమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడి , వర్కింగ్ ప్రెసిడెంట్ లను ఏకగ్రీవం ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ట్రస్ట్ చైర్మన్ ఎగ్గే మల్లేశం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ప్రెసిడెంట్ గా క్యామ మల్లేశం , తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య లను ఏకగ్రీవం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వర్కింగ్ ప్రెసిడెంట్లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కురుమ సంఘాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే ప్రతి ఒక్క పథకాన్ని అందజేస్తామని , కురుమ సంఘం బలోపేతం చేయడానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా 33 జిల్లాల కురుమ సంఘం అధ్యక్షులు అధ్యక్షులు క్యామ మల్లేశం వర్కింగ్ ప్రెసిడెంట్ బీర్ల ఆయిలయ్యలను శాలివాళ్ళతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## చీకటిని పారదోలే వెలుగుల పండుగ దీపావళి:ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి



**కోదాడ అక్టోబర్ 19(మన వార్త ప్రతినిధి)** కోదాడ నియోజకవర్గ ప్రజలకు కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా, చీకటిని పారదోలే వెలుగుల పండుగ దీపావళి కి హిందూ సంస్కృతిలో విశేషమైన ప్రాశస్త్యం ఉందని పేరొన్నారు. దీపావళి ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. దీపావళి ప్రజల జీవితాల్లో కోటి కాంతులు నింపాలని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా.. చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా, దుష్ట శక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి ప్రతి ఇంటా ఆనందాలను, సిరులను కురిపించాలని మంత్రి ఆకాంక్షించారు. ఆనందాన్ని, ఐశ్వర్యాన్ని, ఆరోగ్యాన్ని ఆహ్వానించే దీపావళి పండుగ నాడు లక్ష్మీదేవి మీ ఇంటిల్లిపాదినీ సకల శుభాలతో అనుగ్రహించాలని కోరుకుంటున్నానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బాణా సంచా కాల్చే సమయంలో ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, భక్తి శ్రద్ధలతో పండుగ జరుపుకోవాలని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఆకాంక్షించారు.

## ఎల్లమ్మ ఆలయంలో ప్రతి పౌర్ణమి అన్నప్రసాద వితరణ...



**-సుదగోని గౌడ వంశస్థుల సేవా సంకల్పం...**

**ఇల్లంతకుంట,అక్టోబర్ 19 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట గ్రామానికి చెందిన సుదగోని గౌడ వంశస్థులు ప్రతి నెల పౌర్ణమి రోజున శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి వద్ద భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ నిర్ణయం ఆదివారం గ్రామంలోని గౌడ సంఘ సభ్యుల సమక్షంలో తీసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి పౌర్ణమి నాడు ఎల్లమ్మ తల్లిని దర్శించుకునే భక్తులకు అన్నప్రసాదం అందించడం మా కుటుంబానికి దైవసేవగా భావిస్తున్నాం. గ్రామస్తులందరూ ఈ సేవా కార్యక్రమంలో పాలుపంచుకోవాలని కోరుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో సుదగోని మల్లయ్య,పరశు రాం,ఆంజనేయులు,హనుమాండ్లు,నాగేంద్ర,సత్యనారాయణ,రాంబాబు,కమలాకర్,తదితర గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదానికి గుర్రై చికిత్స పొందుతూ ఉద్యోగి మృతి..



**చిన్న శంకరం పేట అక్టోబర్ 19( మన వార్త ప్రతినిధి )** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ ఇరిగేషన్ ఉద్యోగి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన చిన్న శంకరంపేట మండలం గవలపల్లి చౌరస్తాలో చోటుచేసుకుంది, చిన్న శంకరంపేట ఎస్సై నారాయణ గౌడ్ కథనం మేరకు చేగుంట మండలం బడియారం గ్రామానికి చెందిన బెన్ని కుమార్ (58) మెదక్ ఇరిగేషన్ కార్యాలయంలో విధులు ముగించుకొని అదే గ్రామానికి చెందిన నిఖిల్ స్కూటీపై వస్తుండగా గవలపల్లి చౌరస్తా వద్ద టీవీఎస్ ఎక్సెల్ ఢీకొని తీవ్ర గాయాలకు గురయ్యారు, తలకు తీవ్ర గాయమైన బెన్నీ కుమారును మేడ్చల్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. భార్య సంపతి చేగుంట ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తుంటారు, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నారాయణ గౌడ్ తెలిపారు.

## సజ్జనార్ ఆదర్శాలే నాకు స్ఫూర్తి...



**కోదాడ అక్టోబర్ 19(మన వార్త ప్రతినిధి)** హైదరాబాద్ నగర సీపీగా బాధ్యతలు స్వీకరించిన వీసీ సజ్జనార్ ను ఆదివారం కోదాడ చెందిన తెలంగాణ ఫోక్ కవి, గాయకుడు, మ్యూజిక్ డైరెక్టర్ దేవపంగు ఇంద్ర కుమార్ హైదరాబాదులోని ఆయన ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇంద్ర కుమార్ మాట్లాడుతూ.. విధుల పట్ల అంకితభావంతో పనిచేసే ఉత్తమ అధికారిని, పోలీస్ శాఖలో పేరు ఉన్న ఉన్నత అధికారిని కలవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఆయన ఆదర్శాలు తనకు స్ఫూర్తి అని ఇంద్ర కుమార్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు...



**చిన్న శంకరంపేట అక్టోబర్ 19( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండల కేంద్రంలో రెండు బైకులు ఢీకొని ఇద్దరికీ తీవ్ర గాయాలైన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది, చిన్న శంకరంపేట రైస్ మిల్ సమీపంలో టర్నింగ్ వద్ద చేగుంట వైపు వెళుతున్న బైకును టీవీఎస్ ఎక్సెల్ ఢీ కొట్టింది ఈ ప్రమాదంలో బైక్ పై వెళ్తున్న చెన్నయి పల్లి గ్రామానికి చెందిన రాజేష్, వెంకట్రావుపల్లి చెందిన మల్లయ్య, లకు తీవ్ర గాయాలయ్యాయి, 108 అంబులెన్స్ లో మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## బీసీ బంధు ను విజయవంతం చేసిన వారందరికీ కృతజ్ఞతలు..



**-బీసీ సంఘాల నాయకులు...**

**జమ్మికుంట, అక్టోబర్ 19( మన వార్త ప్రతినిధి):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ను అమలు చేసేంతవరకు పోరాటము ఆగదని బీసీ ఉద్యోగస్తుల సంఘము రాష్ట్ర అధ్యక్షుడు దబ్బేట రవీందర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి టంగుటూరి రాజ్ కుమార్, మండల అధ్యక్షుడు ఏ బూసి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పట్టణంలోని చాణక్య డిగ్రీ కళాశాల లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈనెల 18న బీసీ జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన జమ్మికుంట బంద్ స్వచ్ఛందంగా, సంపూర్ణంగా జరిగిందని వారు తెలిపారు. ఈ బందుకు సహకరించిన వ్యాపార, వాణిజ్య సంస్థల, ప్రభుత్వ ,ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలకు, పట్టణ, మండల ప్రజలకు, కాంగ్రెస్, బిజెపి, సీపీఎం, సిపిఐ ,ఎస్సీ కుల సంఘ నాయకులకు, సహకరించిన ఇతర సంఘాల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 42 శాతం రిజర్వేషన్ ను అసెంబ్లీలో అన్ని పార్టీల మద్దతుతో తీర్మానం చేసి రాష్ట్ర గవర్నర్ కు పంపించడం చాలా సంతోషం అన్నారు. సుప్రీంకోర్టుకు అగ్రకులాలకు చెందిన ఒక వ్యక్తి బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వరాదని పిటిషన్ వేయడంతో కోర్టు కొట్టి వేయడం బాధాకరమన్నారు. అయితే అన్ని రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్ కు మద్దతు ఇస్తున్నందున, కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీ నాయకులతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి, కేంద్ర ప్రభుత్వాన్ని మోడీని ఒప్పించి పార్లమెంటులో బిల్లు పాస్ అయ్యే విధంగా చూడాలని కోరారు. లేనియెడల బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఈ పోరాటాన్ని ఇంకా ఉధృతం చేస్తామని వారు తెలిపారు. రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీలతో సహా అన్ని రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్ కు మద్దతు ఇస్తున్నామని ప్రకటించారన్నారు. మరి ఈ పోరాటము ఏ పార్టీ పైన చేస్తున్నారని కొంతమంది మేధావులు మమ్మల్ని ప్రశ్నిస్తున్నారని వారు తెలిపారు. తమిళనాడు రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలకు 19 శాతం, బీసీలకు 50 శాతము మొత్తము 69 శాతం రిజర్వేషన్ అమలు జరుగుతుందన్నారు. అవసరమైతే ఆ రాష్ట్రంలో రిజర్వేషన్లు ఏ విధంగా అమలు చేస్తున్నారో ప్రత్యేకమైన కమిటీ వేసి ,దానిపై అధ్యయనం చేసి, తెలంగాణ రాష్ట్రంలో తప్పకుండా 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు సమ్మెటసదానందం, దాసరి రామ్మూర్తి గౌడ్,ధర్మల శంకర్ ,రావుల తిరుపతి,గండి రంజిత్ కుమార్, కైలాసకోటి సమ్మయ్య,రా చమల్ల రవి,బూరుగుపల్లి రాము,పసునూటీమల్లికార్జున్,బూరుగుపల్లినాగరాజు,షనగొండ శ్రీనివాస్, రావుల రాజేందర్, రావుల అంజి తదితరులు పాలిన్నారు.

## బీసీ జేఏసీ మండల కన్వీనర్ గా పూలపల్లి...



**చిన్న శంకరంపేట అక్టోబర్ 19( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం బిసి కుల సంఘాల ఐక్యవేదిక కార్యచరణ కమిటీ కన్వీనర్ గా తాజా మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పూలపల్లి యాదగిరి యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, కో కన్వీనర్ గా పోగుల రాజు, బాపని రాధాకృష్ణ,తలకొక్కుల శ్రీనివాస్, ఉప్పల శివకుమార్,వడ్లూరి చంద్రం, లను ఎన్నుకోగా కార్యవర్గ సభ్యులుగా కరణం శ్రీనివాస్, తాటికొండ సుధాకర్, సత్యనారాయణ గౌడ్, రాములు యాదవ్, రాజు శ్రీనివాస్, వెంకట్ గౌడ్, కంజర్ల చంద్రశేఖర్, శ్రీనివాస్ చారి, నాగభూషణం, ప్రవీణ్, శాంతారాం, శివుడు, అక్బర్, బాబు, ధ్యాప బాబు, ఏదుల్ మియా,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీసీ బంద్ సందర్భంగా ఏర్పాటు చేసిన వేదిక వద్ద సమావేశంలో పాల్గొన్న మండల పరిధిలోని వివిధ బిసి కుల సంఘాల నాయకులు బీసీ విద్యావంతులు ప్రజాప్రతినిధులు అఖిలపక్షం రాజకీయ పార్టీలకు చెందిన నేతల సమక్షంలో ఎన్నుకున్నారు, ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల కన్వీనర్ పూలపల్లి యాదగిరి యాదవ్ మాట్లాడుతూ బీసీ కమిటీ పిలుపుమేరకు ఏ కార్యక్రమాన్నైనా మండల బీసీ నాయకులతో కలుపుకొని నిర్వహించడం జరుగుతుందని, బీసీ జేఏసీ ఆధ్వర్యంలో అన్ని కుల సంఘాల మద్దతుతో కార్యక్రమాలు నిర్వహిస్తానని, బీసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అందరి సహకారంతో ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసే విధంగా కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## చీకటిని పారద్రోలే వెలుగుల పండుగ దీపావళి...



**-దీపాల కాంతులవలె ప్రతి ఇంటా వెలుగులు నిండాలి...**

**-యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు...**

**-బిఆర్ఎస్ జిల్లా నాయకులు జడల యశీల్ గౌడ్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 19 / మన వార్త జిల్లా ప్రతినిధి** చీకటిని పారద్రోలే వెలుగుల పండుగ దీపావళి అని.. దీపాల కాంతులవలె తెలంగాణలోని ప్రతి ఇంటా వెలుగులు నిండాలని ఆకాంక్షిస్తూ దీపావళి పండుగ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపు కుంటామన్నారు. చీకటిని పారద్రోలే వెలుగుల పండుగతో తెలంగాణ లోనూ చీకట్లు తొలగి మళ్లీ అభివృద్ధితో వెల్లి విరియాలన్నారు. అగ్ని కొలువైన దీపాల వెలుగులు మనలో అజ్ఞానాంధకారాన్ని తొలగించి , చైతన్యాన్ని రగిలించాలన్నారు. అలాగే బాణసంచా పేల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని.. చిన్నపిల్లలను బాణాసంచాకు దూరంగా ఉంచాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు జడల యశీల్ గౌడ్ పిల్లల తల్లిదండ్రులకు సూచించారు.

## లోడింగ్ కు డబ్బులు మరల వసూలు చేసినట్టాయితే సీజ్ చేస్తాం



**వాజేడు అక్టోబర్ 19 మనవార్త** టేకులగూడెం ఇసుక క్వారీనీ వాజేడు మండలం తహసీల్దార్ శ్రీనివాస్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ కుమారస్వామి శనివారం రోజున ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్వారీలో రేజింగ్ నిర్వాహకులు లారీ డ్రైవర్ల దగ్గర 4000 రూపాయలు వసూలు చేయడంతో లారీ డ్రైవర్లు వాజేడు మండలం తహసీల్దార్ శ్రీనివాస్ కు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ కుమారస్వామికి డ్రైవర్లు తెలపడంతో లోడింగ్ చేపిస్తున్న వ్యక్తినీ ఎంత వసూలు చేసావని 4000 రూపాయలు ఎందుకు వసూలు చేసావని గట్టిగ నీలాదియడంతో వసూలు చేసిన డబ్బులను లోడింగ్ చేసుకున్న లారీల డ్రైవర్లకు తహసీల్దార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ డబ్బులు ఇప్పించారు. రెవిన్యూ అధికారులు టిఎస్ఎండిసి ఎంప్లాయిస్ ను లోడింగ్ కు డబ్బులు తీసుకుంటుంటే టిఎస్ఎండిసి ఎంప్లాయిస్ ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించగా లోడింగ్ కు డబ్బులు వివ్వవద్దని చెప్పిన వారు నిర్వాహకులకు ఇస్తున్నారని తెలిపారు. లారీ డ్రైవర్లకు తాగడానికి నీళ్లు ఏర్పాటు ఎందుకు చేయడం లేదని, నీళ్లు లారీల డ్రైవర్లకు అందించాలని అదేశించారు. సొసైటీ సభ్యులతో తహసీల్దార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ లోడింగ్ చేయు దగ్గర ఉండాలనీ తెలిపారు. లోడింగ్ అయినా లారీలను పార్కింగ్ స్థలంలో నిలుపుదల చేయాలనీ రెవిన్యూ అధికారులు ఏచ్చరించారు. జాతీయ రహదారి పై లారీల నిలుపుదల చేయడంతో నేషనల్ హైవే ధ్వసం అవుతుంది అని ఎచ్చరించారు. క్వారిని తనిఖీ చేయు సమయంలో పేరూరు ఎస్సై కృష్ణప్రసాద్,కాంగ్రెస్ నాయకులు ప్రసాద్ బాబు,కాంగ్రెస్ నాయకులు పూనెం రాంబాబు,కామ్యూనిస్ట్ పార్టీ దాబ్బాకట్ల లక్ష్మయ్య సమక్షంలో నిబంధనలకు విరుద్ధంగా మరల ఇసుక లోడింగ్ కు లారీ డ్రైవర్ల దగ్గర డబ్బులు వసూలు చేస్తే ములుగు జిల్లా వాజేడు మండలం టేకులగూడెం ఇసుక క్వారీనీ సీజ్ చేస్తామని ఏచ్చరించారు.

# తగ్గిన బంగారం, వెండి ధరలు



కనీవినీ ఎరుగని రీతిలో రికార్డుల్ని బద్దలుకొడుతూ రాకెట్ వేగంతో దూసుకెళ్తున్న పసిడి ధరలకు కాస్త బ్రేక్ పడింది. నేడు ధనత్రయోదశి సందర్భంగా బంగారం ధరలు స్వల్పంగా తగ్గాయి. తులంపై రూ. 1,900 తగ్గింది. దీంతో పలు నగరాల్లో బంగారం ధరల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. శనివారం ఉదయం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర రూ. 1,910 తగ్గి రూ. 1,30,860కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,750 పతనమై రూ. 1,19,950గా ఉంది. అటు వెండి (**silver**) కూడా భారీగా పతనమైంది. ఒక్కరోజే కేజీపై ఏకంగా రూ. 13వేలు తగ్గింది. ప్రస్తుతం హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ. 1,90,000గా ఉంది. ధంతేరస్‌ను ధనలక్ష్మిని ఆరాధించే పవిత్రమైన రోజుగా అభివర్ణిస్తారు. భక్తుల కోరికలను తీర్చడానికి 'అదృష్ట లక్ష్మి' తనను పూజించే ప్రతి ఇంటికీ ఈ రోజు అతిథిగా విచ్చేస్తుందన్నది ఒక నమ్మకం. అందుకే ఈ పండుగ రోజు బంగారం, వెండి వంటి వస్తువులు కొనుగోలు చేయడం శుభప్రదమని ప్రజల విశ్వాసం. ఈ క్రమంలో నేడు బంగారం ధరలు తగ్గడంతో ప్రజల్లో ఉత్సాహం నెలకొంది. మరోవైపు మార్కెట్లో బంగారం కొనుగోళ్లు జోరుగా సాగుతున్నాయి.

# మెరిసిన బ్యాంకింగ్, చమురు షేర్లు




దేశీయ స్టాక్ మార్కెట్లు వరుస లాభాల్లో కొనసాగుతున్నాయి. శుక్రవారం సూచీలు ఒడిదొడుకులకు లోనైనప్పటికీ మదుపరుల కొనుగోళ్ల మద్దతుతో నిలబడ్డాయి. ఈ క్రమంలోనే బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 484.53 పాయింట్లు లేదా 0.58 శాతం ఎగబాకి 83,952.19 వద్ద ముగిసింది. జూన్ 27 నుంచి ఈ స్థాయిని సూచీ తాకడం ఇదే తొలిసారి. నిజానికి ఇంట్రా-డేలో 704.58 పాయింట్లు పుంజుకొని 84 వేల మార్కుకు ఎగువన 84,172.24 వద్దకు వెళ్లింది. అయితే అమ్మకాల ఒత్తిడితో ఎంతో సమయం ఈ ఉత్సాహం కొనసాగలేకపోయింది. అలాగే నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ సైతం 124.55 పాయింట్లు లేదా 0.49 శాతం ఎగసి 52 వారాల గరిష్ఠాన్ని తాకుతూ 25,709.85 వద్ద నిలిచింది. సెన్సెక్స్ షేర్లలో ఏషియన్ పెయింట్స్ అత్యధికంగా 4.18 శాతం పెరిగింది. మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్, ఐటీసీ, హిందుస్థాన్ యునీలివర్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లూ మెప్పించాయి. రంగాలవారీగా కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఎఫ్ఎంసీజీ, ఆటో, హెల్త్‌కేర్, బ్యాంకింగ్, టెలికం, ఆర్థిక సేవలు, చమురు షేర్లు ఆకట్టుకున్నాయి. అయితే బీఎస్ఈ స్మాల్‌క్యాప్ సూచీ 0.49 శాతం, మిడ్‌క్యాప్ సూచీ 0.43 శాతం పడిపోయాయి. ఇదిలావుంటే ఈ వారం మొత్తంగా సెన్సెక్స్ 1,451.37 పాయింట్లు లేదా 1.75 శాతం, నిఫ్టీ 424.5 పాయింట్లు లేదా 1.67 శాతం లాభపడ్డాయి. ఇక విదేశీ సంస్థాగత మదుపరులు (ఎఫ్ఐఐ) పెట్టుబడుల జోష్‌తో ఉన్నారు. గురువారం రూ. 997.29 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను కొనుగోలు చేశారు. అయితే దేశీయ సంస్థాగత మదుపరులు (డీఐఐ) రూ. 4,076.20 కోట్ల పెట్టుబడుల్ని పెట్టారు. గతకొంత కాలం నుంచి విదేశీ మదుపరులు భారతీయ మార్కెట్లపట్ల నిరాసక్తిని ప్రదర్శిస్తున్నా.. దేశీయ మదుపరులు మాత్రం విశ్వాసాన్ని చూపుతున్నారు. ఇదిలావుంటే జపాన్, చైనా, హాంకాంగ్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. దక్షిణ కొరియా సూచీ లాభపడింది. రాష్ట్రానికి చెందిన ప్రముఖ గ్రానైట్ గనుల నిర్వహణ సంస్థ మిడ్‌వెస్ట్ లిమిటెడ్ ఐపీవోకి పెట్టుబడిదారుల నుంచి విశేష స్పందన లభించింది. కంపెనీ జారీ చేసిన షేర్లకు 88 రెట్ల బిడ్డింగ్ దాఖలయ్యాయి. రూ. 451 కోట్ల నిధుల సేకరణ కోసం 31,17,460 షేర్లను విక్రయానికి పెట్టగా, వీటికి 27,39,83,178 షేర్ల బిడ్డింగ్ దాఖలయ్యాయి. నికరంగా 87.89 రెట్ల అధికంగా బిడ్డింగ్ నమోదైందని ఎన్ఎస్ఈ డాటా వెల్లడించింది. ఇప్పటికే నాన్-ఇనిస్టిట్యూషనల్ ఇన్వెస్టర్ 168.07 రెట్ల సబ్‌స్క్రైబ్ కాగా, అలాగే క్వాలిఫైడ్ ఇనిస్టిట్యూషన్ బయ్యర్లు(క్యూఐబీ) 139.87 రెట్లు, రిటైల్ ఇండివిజ్వల్ ఇన్వెస్టర్లు 24.26 రెట్లు బిడ్డింగ్‌లు దాఖలయ్యాయి. షేరు ధరల శ్రేణిని రూ. 1,014-1,065 మధ్యలో నిర్ణయించింది. ఈ ఐపీవోల భాగంగా తాజా షేర్లను విక్రయించడం ద్వారా రూ. 250 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ రూట్‌లో మరో రూ. 201 కోట్లు సమీకరించినట్టు అయింది. సంస్థకు తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్‌లో 16 గ్రానైట్ గనులు ఉన్నాయి.

# లగ్జరీ విమానాన్ని తలదన్నేలా వందే భారత్!




భారతీయ రైల్వేస్‌లో వందే భారత్ రైళ్లు ఒక సంచలనం అయితే.. ఇప్పుడు వాటి స్థాయిని పెంచేలా వందే భారత్ స్లీపర్ ట్రైన్లు వచ్చేస్తున్నాయి. వందే భారత్ స్లీపర్ అనేది సుదూర, హై-స్పీడ్ ఎలక్ట్రిక్ మల్టిపుల్ యూనిట్ (**EMU**) రైలు, ఇది వేగం, ఆధునిక సౌకర్యాలను మిళితం చేయడానికి రూపొందించారు. ఈ రైలు సెమీ-హై-స్పీడ్ పగటిపూట ప్రయాణానికి పర్యాయపదంగా మారింది. ఇప్పుడు స్లీపర్ వెర్షన్ వచ్చేసింది. ఇది ప్రయాణీకులు ప్రీమియం సౌకర్యాలతో సుదీర్ఘ ప్రయాణాలను ఆస్వాదించడానికి ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. ఈ వందే భారత్ స్లీపర్ రైలులో 11 **AC** 3-టైర్ కోచ్‌లు, 4 **AC** 2-టైర్ కోచ్‌లు, 1 **AC** ఫస్ట్ క్లాస్ కోచ్ ఉంటాయి. వీటిలో దాదాపు 1,128 మంది ప్రయాణీకులు కూర్చోవడానికి, నిద్రించడానికి వీలు ఉంది. 823 బెర్తులు ప్రయాణికులకు, 34 ఆన్‌బోర్డ్ సిబ్బందికి రిజర్వు చేశారు. ప్రతి కోచ్ పూర్తిగా ఎయిర్ కండిషన్ చేశారు. ఇందులో విశాలమైన బంక్ బెడ్‌లు, నిచ్చెనలు, ఎర్గోనామిక్ ఇంటీరియర్‌లు ఉన్నాయి. భద్రత, ప్రయాణీకుల సౌకర్యానికి కూడా ప్రాధాన్యత ఇచ్చారు. కోచ్‌లలో బహుళ రెస్ట్‌రూమ్‌లు (ఒకటి వికలాంగులకు అనుకూలమైనది), ఆటోమేటిక్ ఇంటర్-కోచ్ తలుపులు, వాసన నియంత్రణ వ్యవస్థలు ఉంటాయి. ఈ రైలు సెన్సార్ ఆధారిత లైటింగ్, సమాచార ప్రదర్శన వ్యవస్థలు, %ఔఆ-ఖీఆ, ఖూదీ% ఛార్జింగ్ పాయింట్లు, పబ్లిక్ అనౌన్స్‌మెంట్ సిస్టమ్‌లతో పాటు భారతదేశపు రైలు ఢీకొనకుండా నిరోధించే సాంకేతికత అయిన కవాచ్‌ను అనుసంధానిస్తుంది. వేగం పనితీరు.. పగటిపూట వందే భారత్ రైళ్ల మాదిరిగానే అదే ఏరోడైనమిక్ %జువీఖ% ప్లాట్‌ఫామ్‌పై నిర్మించబడిన ఈ స్లీపర్ వెర్షన్ గరిష్టంగా గంటకు 180 కి.మీ. వేగంతో, సాధారణ సర్వీస్ వేగం గంటకు 160 కి.మీ.తో రూపొందించబడింది. బహుళ-యూనిట్ ఆర్కిటెక్చర్ వేగవంతమైన త్వరణం, వేగాన్ని తగ్గించడానికి అనుమతిస్తుంది, ఇది సుదూర మార్గాల్లో సమర్థవంతంగా చేస్తుంది. వందే భారత్ స్లీపర్ మొదట ఢిల్లీని అహ్మదాబాద్, భోపాల్, పాట్నా వంటి గమ్యస్థానాలతో కలుపుతుంది, ప్రయాణ సమయాల్లో 1,000 కి.మీ వరకు దూరాన్ని కవర్ చేస్తుంది. రెండవ రైలు సెట్ సిద్ధమైన తర్వాత, 2025 అక్టోబర్ మధ్యలో దీనిని అధికారికంగా ప్రారంభించనున్నట్లు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ సూచించారు. విజయవంతంగా అమలు అయితే, వందే భారత్ స్లీపర్ వేగం, సౌకర్యం, ఆధునిక సౌకర్యాల సాటిలేని కలయికను అందిస్తుంది.

# రిలయన్స్ లాభం రూ.18,165 కోట్లు



ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూలై-సెప్టెంబరు త్రైమాసికం (క్యూ2)లో కార్పొరేట్ దిగ్గజం రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) కన్సాలిడేటెడ్ నికర లాభం 9.6% పెరిగి రూ. 18,165 కోట్లకు చేరింది. గత ఏడాది ఇదే కాలంలో లాభం రూ. 16,563 కోట్లుగా ఉంది. సమీక్షా కాలంలో మొత్తం రెవెన్యూ 9.9 శాతం పెరుగుదలతో రూ. 2,83,548 కోట్లుగా నమోదైంది. రిటైల్, టెలికాం వ్యాపారాలు బలమైన వృద్ధిని నమోదు చేయడంతో పాటు కంపెనీకి అత్యంత కీలకమైన ఆయిల్, కెమికల్ రంగాలు రికవరీ సాధించడం ఈ వృద్ధికి ప్రధానంగా దోహదపడినట్టు ఆర్ఐఎల్ తెలిపింది. అయితే ఇన్వెంటరీ నష్టాలు మొత్తం ఆదాయాలను ప్రభావితం చేశాయని, జూన్ త్రైమాసికానికి ప్రకటించిన రూ. 26,994 కోట్లతో పోల్చితే లాభం 33% తగ్గిందని వివరించింది. టెలికాం విభాగంలో కొత్త కస్టమర్ల జోడింపు, ఒక్కో వినియోగదారునిపై పుంజుకున్న ఆదాయం, వైర్‌లెస్ బ్రాడ్‌బ్యాండ్ సర్వీసులు ప్రపంచంలోనే అతిపెద్ద సేవగా మారడం.. టెలికాం సర్వీసుల విభాగంలో ఆదాయం 13% పెరగడానికి దోహదపడ్డాయి. ఈ ఏడాది జూన్ 30 నాటికి కంపెనీ రుణ భారం రూ. 3.38 లక్షల కోట్లుండగా సెప్టెంబరు 30వ తేదీ నాటికి రూ. 3.48 లక్షల కోట్లకు పెరిగింది. జామ్‌నగర్‌లోని రెండు రిఫైనరీలు, పెట్రో కెమికల్ ప్లాంట్లు మెరుగైన పనితీరు ప్రదర్శిస్తున్నాయి. క్యూ2లో స్థూల లాభం (ఎబిటా) 21% వృద్ధితో రూ. 15,008 కోట్లకు చేరింది. త్రైమాసిక రిఫైనింగ్ సామర్థ్యం 2.08 కోట్ల టన్నులుగా ఉంది. ఒక త్రైమాసికంలో అత్యధిక సామర్థ్యం ఇదే. అయితే క్రూడాయిల్ ధరలు భారీగా తగ్గడం వల్ల నిల్వ చేసిన ఇన్వెంటరీ విలువ గణనీయంగా పడిపోయింది. ఫలితంగా ఇన్వెంటరీ నష్టం రెట్టింపై రూ. 8,421 కోట్లకు చేరింది. రిలయన్స్ గ్రూప్‌నకు చెందిన వినియోగ వస్తువుల విభాగం రిలయన్స్ కన్స్యూమర్ ప్రోడక్ట్స్ (ఆర్‌సీపీఎల్) స్థూల ఆదాయం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రథమార్ధంలో రూ. 9,850 కోట్లకు చేరింది. డిసెంబరు త్రైమాసికంలో ఈ విభాగం ఆదాయం రూ. 5,400 కోట్లుందని కంపెనీ సీఎఫఓ వి.శ్రీకాంత్ అన్నారు. టెలికాం, డిజిటల్ వ్యాపారాల అనుబంధ విభాగం జియో ప్లాట్‌ఫామ్స్ లాభం క్యూ2లో 13% పెరిగి రూ. 7,379 కోట్లకు చేరింది. ఈ వ్యాపారానికి కీలకమైన నాలు గు విభాగాల్లోనూ.. డేటా మినిట్ వినియోగం, డేటా వినియోగం, ఒక్కో వినియోగదారునిపై సగటు ఆదా యం (ఆర్పు), మొత్తం చందాదారుల సంఖ్యలో వృద్ధి నమోదైంది. క్యూ1తో పోల్చితే క్యూ2లో ఆర్పు రూ. 208.8 నుంచి రూ. 211.4కి పెరిగింది. వైర్‌లెస్ బ్రాడ్‌బ్యాండ్ సర్వీస్ జియో ఎయిర్ ఫైబర్ చందాదారుల సంఖ్య 95 లక్షలకి చేరింది. ప్రపంచంలో ఏ ఇతర ఆపరేటర్ల చందాదారుల కన్నా ఇది అధికం. కాగా రిలయన్స్ రిటైల్ వెంచర్స్ లిమిటెడ్ లాభం వార్షిక ప్రాతిపదికన 22% వృద్ధితో రూ. 3,457 కోట్లకు చేరింది. మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ విభాగంలోని జియో స్టార్ రూ. 7,232 కోట్ల ఆదాయంపై రూ. 1,322 కోట్ల నికరలాభం ప్రకటించింది. రిలయన్స్ క్విక్ హైపర్-లోకల్ కామర్స్ 1,000 నగరాలకు విస్తరించగా.. 5,000 పిన్‌కోడ్ ప్రాంతాలకు కార్యకలాపాలు విస్తరించాయి. ఈ విభాగంలో పోటీదారులందరినీ పక్కకు నెట్టి రిలయన్స్ అగ్రస్థానంలో నిలిచింది. 10 నగరాల్లో ఆర్డర్ చేసిన 30 నిమిషాల్లోగా డెలివరీ ఇస్తామన్న హామీతో ఈ క్విక్ హైపర్ లోకల్ డెలివరీలను ఎలక్ట్రానిక్స్, విడిభాగాలకు కూడా విస్తరించారు. కాగా జియోమార్ట్ 58 లక్షల మంది కొత్త కస్టమర్లను చేర్చుకుంది. "ఓ2సీ, జియో, రిటైల్ వ్యాపార విభాగాలు అందించిన వాటాతో రెండో త్రైమాసికంలో రిలయన్స్ అద్భుతమైన పనితీరు ప్రదర్శించింది. డిజిటల్ సర్వీసుల వ్యాపారం కొత్త చందాదారులను చేర్చుకుంటూ పాజిటివ్ ధోరణిని ముందుకు నడిపిస్తోంది. ఇటీవల ప్రకటించిన జీఎస్టీ సంస్కరణలు వినియోగ వృద్ధికి ఊతంగా నిలిచాయి. ఇవన్నీ కలిసి మా ఆదాయం, ఎబిటా శక్తివంతంగా ఉండేందుకు దోహదపడుతున్నాయి."

## ఈ లక్షణాలు మధుమేహానికి సంకేతాలు..!



డయాబెటిక్ బాధితుల్లో రాత్రి నిద్రలో తరచుగా మేలకువ రావటం, లేదంటే పూర్తిగా నిద్రలేకపోవడం వంటి నిద్ర సమస్యలు ఉండవచ్చు. తరచూ మూత్రం రావడం. దాహం ఎక్కువగా వేస్తుంది. గొంతు ఎండిపోతున్నట్లు ఉంటుంది. అకారణంగా బరువు తగ్గడం, బాగా నీరసం. చూపు మందగిస్తుంది. తరచూ పంటి చిగుళ్లలో ఇన్ఫెక్షన్లు వస్తాయి. రాత్రుళ్లు నిద్రలో దాహం వేయటం, పదే పదే లేవడం వంటి సమస్యను ఎదుర్కొంటున్నట్లయితే, ఇది కూడా మధుమేహానికి సంకేతం. శరీరంపై గాయాలు త్వరగా మానవు. అతిగా ఆకలి వేస్తుంది. కాళ్లలో స్పర్శ తగ్గుతుంది. కొంతమందికి కాళ్లు తిమ్మిర్లు ఎక్కుతాయి. రక్తంలో చక్కెరల స్థాయిలు నిర్ధారిత మోతాదుకు మించి పెరిగితే మధుమేహం ఉన్నట్లే. కొందరిలో తరచూ ఆయాసం, వాంతులు, విరేచనాలు, చర్మం, మర్మాయవయాల వద్ద ఇన్ఫెక్షన్లు కనిపించవచ్చు. వృషణాలలో దురద. అంగంలో మంటగా ఉండటం. శృంగార కోరికలు సన్నగిల్లడం. చర్మం ముడత పడటం. కొంతమందిలో ఫ్యాన్ ఫుల్ స్పీడ్‌తో తిరుగుతున్నప్పటికీ ఒంటిపై చెమటలు పడుతుంటాయి. ఇలాంటి సందర్భాల్లో కూడా ఒకసారి మీ గ్లూకోజ్ స్థాయిని చెక్ చేసుకోండి. ఇది కూడా మధుమేహానికి సంకేతం కావొచ్చు. టైప్-2 డయాబెటిస్ తొలిదశలో గుర్తించడం కష్టం. రక్త నాళాలు, మూత్రపిండాలు, గుండె సమస్యలు వచ్చిన తర్వాతే ఎక్కువ మంది గుర్తిస్తారు. ఇకపోతే, డయాబెటిక్ బాధితులు తీసుకోవాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలు శారీరక శ్రమ అవసరం. అంటే వ్యాయామం, నడక, ఇతరత్రా పనులు చేయాలి. రోజుకు కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయాలి. ఆఫీసుల్లో ఎక్కువ సేపు కుర్చొని పనిచేయాల్సిన వచ్చినప్పుడు.. మధ్య మధ్యలో లేచి చిన్న చిన్న వ్యాయమాలు చేయండి. జంక్ ఫుడ్, ఫాస్ట్ ఫుడ్, వేపుళ్లు తదితర వంటకాలకు దూరంగా ఉండండి. మధుమేహం ఉన్నవారు వైద్యులు ఇచ్చే మందులను క్రమం తప్పకుండా వాడాలి.

## వీటిని డైట్‌లో చేర్చుకుంటే..
## ఖచ్చితంగా బరువు తగ్గుతారు..



భారతీయ వంటకాల్లో ఉపయోగించే మసాలాలు చాలా ఫేమస్. వీటిని కేవలం వంటలకు మాత్రమే కాకుండా.. ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. పూర్వం మందులు సరిగ్గా లేనప్పుడు.. వీటినే చికిత్సకు ఉపయోగించేవారు. ఈ మసాలాల్లో లవంగాలు కూడా ఒకటి. లవంగాలను పలు రకాల ఆహార పదార్థాల్లో ఉపయోగిస్తూ ఉంటారు. లవంగాల్లో ఎన్నో ఆరోగ్య కరమైన పోషకాలు ఉన్నాయి. వీటితో అనేక వ్యాధులను నయం చేసుకోవచ్చు. లవంగాల్లో పలు రకాల యాంటీ ఆక్సిడెంట్లు కూడా లభ్యమవుతాయి.లవంగాలు తీసుకోవడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి అనేది పెరుగుతుంది. దీని వల్ల పలు రకాల సీజనల్ వ్యాధులతో పోరాడే శక్తి లభిస్తుంది. లవంగాలతో నోటి ఆరోగ్యాన్ని కూడా మెరుగు పరచుకోవచ్చు. దంతాలు, చిగుళ్ల సమస్యలు, నోటి దుర్వాసన తగ్గించుకోవచ్చు. లవంగాల్లో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలతో... శరీరంలోని ఫ్రీ రాడికల్స్ సమస్యను తగ్గించుకోవచ్చు. వీటితో క్యాన్సర్, గుండె జబ్బులు, డయాబెటీస్ వంటి వాటిని కంట్రోల్ చేయవచ్చు. లవంగాలతో ముఖ్యంగా బరువు కూడా తగ్గొచ్చు. వెయిట్ లాస్ అయ్యేందుకు చాలా రకాలుగా లవంగాలను యూజ్ చేయవచ్చు. రాత్రి పడుకునే ముందు గ్లాస్ నీటిలో రెండే లేదా మూడు లవంగాలను వేసి.. ఉదయం తాగాలి. అదే విధంగా లవంగాలను పొడిలా చేసుకుని.. గోరు వెచ్చని నీటిలో కలిపి అయినా తీసుకోవచ్చు. లవంగాలతో టీ కూడా తయారు చేసుకుని తాగవచ్చు. ఇలా ఎలా తీసుకున్నా వెయిట్ లాస్ అవుతారు.

## రోజూ ఈ జ్యూస్ తాగితే ఇన్ని లాభాలా..?



జీర్ణ సమస్యలతో బాధపడేవారికి పైనాపిల్ జ్యూస్ చాలా మేలు చేస్తుంది. మీరు అతిసారం, కడుపు నొప్పి, మలబద్ధకం లేదా ఉబ్బరంతో బాధపడుతుంటే, పైనాపిల్ రసం మీకు సరైనది.ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ పండులో లభించే కాల్షియం, మెగ్నీషియం, ఇతర పోషకాలు పైనాపిల్స్‌లో తగినంత పరిమాణంలో కనిపిస్తాయి. ఇది ఎముకలు, దంతాలను బలపరుస్తుంది.పైనాపిల్ రసంలో పోషకాలు సమృద్ధిగా లభిస్తాయి. ముఖ్యంగా మాంగనీస్, కాపర్, విటమిన్ బి6, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలన్నీ ఎముకల ఆరోగ్యం, రోగనిరోధక శక్తి, గాయం నయంకావటం, శక్తి ఉత్పత్తి చేయటానికి, కణజాల సంశ్లేషణలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి.ఇందులో ఐరన్, కాల్షియం, ఫాస్పరస్, జింక్, కోలిన్, విటమిన్లు కె, బి కూడా ఉంటాయి.పైనాపిల్ యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి అద్భుతమైన మూలం. ఇది గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. పైనాపిల్ జ్యూస్ తాగడం వల్ల గుండె సంబంధిత వ్యాధులు రాకుండా ఉంటాయి. పైనాపిల్ రసంలో విటమిన్ ఎ లభిస్తుంది. ఇది కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. పిల్లలకు పైనాపిల్ జ్యూస్ ఇవ్వడం వల్ల కంటి చూపు మెరుగుపడుతుంది. అనేక రకాల క్యాన్సర్‌తో పోరాడవచ్చు.. బ్రోమెలైన్ జీర్ణక్రియ, గుండె ఆరోగ్యంతో పాటు అనేక రకాల క్యాన్సర్‌ల నుండి మిమ్మల్ని కాపాడుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఆస్తమా లక్షణాలను కూడా తగ్గించవచ్చు. పైనాపిల్ రసం ఉబ్బసంతో ఇబ్బంది పడేవారికి కూడా మేలు చేస్తుంది. పైనాపిల్ జ్యూస్‌లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇది మీ శరీరాన్ని డ్యామేజ్ నుండి, ఇతర వ్యాధుల నుండి కాపాడుతుంది. ఇందులో బ్రోమెలైన్ అనే ఎంజైమ్‌ల సమూహం కూడా ఉంటుంది. ఇది వాపును తగ్గిస్తుంది, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది.


## పోషకాల దానిమ్మ..
## ఈ సమస్యలున్న వారు తినకూడదంట..




పండ్లు మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. రెగ్యులర్‌గా పండ్లు తినేవారికి జబ్బులు అంత తేలికగా దరిచేరవు. అందుకే.. వైద్యులు పండ్లను తినాలని సూచిస్తుంటారు.ఎందుకంటే.. పండ్లలో పోషకాలతోపాటు.. వ్యాధులను నివారించే లక్షణాలను కలిగి ఉంటాయి.. అలాంటి పండ్లలో దానిమ్మ ఒకటి.. దానిమ్మ పండు.. చాలా రుచిగా.. తీపిగా ఉంటుంది. ఇది అనేక వ్యాధుల నివారణకు కూడా ఉపయోగపడుతుంది. రక్తహీనత, పలు సమస్యల నివారణకు దానిమ్మపండు తినాలని వైద్యులు సూచిస్తున్నారు. దానిమ్మ పండులో విటమిన్ సి, బి ఉంటాయి. ఇందులో మెగ్నీషియం, పొటాషియం, ఫాస్పరస్, సెలీనియం, జింక్ పుష్కలంగా ఉన్నాయి. అయితే.. దానిమ్మ పండు తినడం వల్ల కలిగే ప్రయోజనాలతో పాటు, కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి. దానిమ్మ తినడం వల్ల కలిగే లాభాలు, నష్టాలు ఏంటో తెలుసుకోండి.. దానిమ్మలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉన్నాయి. ఇతర పండ్ల రసాల కంటే దానిమ్మ రసంలో ఎక్కువ యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది కణాలను దెబ్బతినకుండా కాపాడుతుంది.క్యాన్సర్ రాకుండా ఉండాలంటే దానిమ్మపండు తినాలి. దానిమ్మ రసం క్యాన్సర్‌తో బాధపడేవారికి మేలు చేస్తుంది. ప్రోస్టేట్ క్యాన్సర్ కణాలను నిరోధించడానికి దానిమ్మ రసం తీసుకోవాలి. ఇది క్యాన్సర్ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. అల్జీమర్స్ వ్యాధి రాకుండా ఉండాలంటే దానిమ్మపండు తినాలి. దీని విత్తనాలు అల్జీమర్స్ వ్యాధి అభివృద్ధిని నిరోధిస్తాయి. ఇంకా జ్ఞాపకశక్తిని బలపరుస్తాయి.దానిమ్మ రసం పేగు మంటను తగ్గించడం ద్వారా జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.. విరేచనాల సమస్య ఉంటే, దానిమ్మ రసం తీసుకోవద్దని నిపుణులు సూచిస్తున్నారు. కీళ్ల నొప్పులు, నొప్పి.. ఇతర రకాల ఆర్థరైటిస్‌లకు దానిమ్మ రసం ప్రయోజనకరంగా ఉంటుంది. దానిమ్మ రసం గుండె జబ్బులకు కూడా మేలు చేస్తుంది. రక్తపోటు రోగులకు కూడా దానిమ్మ రసం ప్రయోజనకరంగా ఉంటుంది. మధుమేహం ఉన్న వారు సైతం దానిమ్మ రసాన్ని తాగొచ్చు.. దానిమ్మ ఇన్సులిన్, రక్తంలో చక్కెరను తగ్గించడంలో సహాయపడుతుంది.

# రక్తదానం

## ఆరోగ్యానికి ప్రయోజనకరం...




అన్ని దానాల కంటే ముఖ్యమైనది రక్తదానం. చావుతో కొట్టు మిట్టాడుతున్న మనిషిని బతికిస్తుంది రక్తం. జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవంను ప్రతి సంవత్సరం అక్టోబరు 1 న జరుపు కుంటారు. 1975లో స్వరూప కృష్ణన్, డాక్టర్ జె.జి జోలీల చొరవతో ఈ ఈ కార్యక్రమం ప్రారంభమయింది. ఈ సందర్భంగా రక్తం అంటే ఏమిటి.. రక్తదానం ఎలా చేయాలి.. ఎవరు రక్తదానానికి అర్హులు.. రక్తాన్ని దానం చేయడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలేమిటి అనే విషయాలను తెలుసుకుందాం..రక్త దానం చేయాలంటే చాలామంది ముందుకు రారు. రక్తం తగ్గితే తమ ఆరోగ్యానికి ప్రమాదమని భయపడు తుంటారు. అయితే దీనిపై ప్రతి ఒక్కరికి అవగాహన రావాలి. ఎంత రక్తం బయటికి పోతే అంత స్వచ్ఛమైన రక్తం మళ్లీ తయారవుతోంది. దీంతో మనిషి మరింత ఆరోగ్యంగా ఉంటారని నిపుణులు చెబుతున్నారు.కారల్ ల్యాండ్ స్టీనర్ అనే వైద్య శాస్త్రవేత్త 1900 సంవత్సరంలో రక్తాన్ని తొలిసారిగా వర్గీకరించాడు. తన పరిశోధనల్లో నాలుగు రక్త వర్గాలను కనుగొన్నాడు. అవి %-ూ, దీ,ూదీ, ూ% అనే వర్గాలుగా విభజించాడు. ఆ తర్వాత వీటిని మళ్లీ ప్రతి గ్రూపులోనూ నెగిటివ్, పాజిటివ్ గా వర్గీకరణ చేశారు. రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయడానికి వీలుకాదు. శరీరంలో అత్యంత కీలకమైన ద్రవరూప కణజాలం రక్తమే. మొత్తం శరీర బరువులో ఎనిమిది శాతం బరువు రక్తానిదే. రక్తాన్ని పరిశీలించా లనుకుంటే పరీక్ష నాళికలో వేసిన కొంత సేపటికే అది మూడు పొరలుగా విడిపోతుంది. ఈ మూడింటిలో ఎక్కువ మందం ఉన్న పొర, ఎండుగడ్డి రంగులో, పారదర్శకంగా పైకి తేలుతూ కనిపిస్తుంది. దీనిని “ప్లాస్మా” అంటారు. దీని దిగువన, అతి తక్కువ మందంతో ఉండే తెల్లటి పొర తెల్లరక్త కణాలు. అట్టడుగున దరిదాపు ప్లాస్మా లేయర్ ఉన్నంత మందంగానూ ఎర్రటిపొర ఎర్రరక్త కణాలుగా గుర్తించవచ్చు. రక్తంలో మొత్తం 4000 విభాగాలున్నా అందులో ముఖ్యమైనవి నాలుగు మాత్రమే. ఇవి ఎముక మజ్జలో ఎప్పటికప్పుడు తయారవు తుంటాయి. అయితే దాతలు ఎవరైనా సరే రక్తాన్ని దానం చేసి, మరొకరి ప్రాణాలను కాపాడొచ్చు. రోగ నివారణ కోసం,




ప్రమాదాల సమయంలో, విపత్కర ఆరోగ్య పరిస్థితుల్లో బాధితుల శరీరంలో రక్తం తగినంతగా లేకపోతే మరొకరి నుంచి రక్తాన్ని ఎక్కిస్తుంటారు. ఇలా ఒకరి రక్తం మరొకరికి ఇచ్చే విధానమే రక్తదానం. ఇలా రక్తదానం చేయడం కేవలం సేవ మాత్రమే కాదు, ప్రతి ఒక్కరి బాధ్యత. రక్తాన్ని తీసుకొనే వ్యక్తిని “గ్రహీత” అని, ఇచ్చే వ్యక్తిని “దాత” అని అంటారు. ఓ గ్రూప్ రక్తం కలిగిన వారిని “విశ్వదాత” అని, ఎబి . గ్రూపుల రక్తం కలిగినవారిని “విశ్వ గ్రహీత” అని అంటారు. తగినంత ఆరోగ్యంగా ఉంటూ 16 నుంచి 60 సంవత్సరాల వయసు లోపల ఉన్నవారెవరైనా రక్తదాతలు కావొచ్చు.. 45 కేజీల కంటే అధిక శరీర బరువు కలిగిన వారు, రక్తపోటు, నాడీ రేటు, గుండె కొట్టుకునే స్థితి, సాధారణంగా ఉన్నవారు రక్తాన్ని దానం చేయవచ్చు. ఒక వ్యక్తి ప్రతి 3-4 నెలలకు ఒక్కసారి రక్తాన్ని దానం చేయొచ్చు. 18 ఏళ్లు నిండిన వారు జీవిత కాలంలో 168 సార్లు రక్తదానం చేయొచ్చు. ఈ లెక్కన ప్రతి ఒక్కరూ 672 మంది ప్రాణాలు కాపాడొచ్చు. రక్తాన్ని సేకరించిన తర్వాత 35 నుంచి 45 రోజుల పాటు నిల్వ చేస్తారు. ఈ రక్తాన్ని మూడు రూపాల్లో విభజిస్తారు. రెడ్ సెల్స్, ప్లాస్మా, ప్లేట్లెట్స్ అనే ఈ మూడు రకాలని ముగ్గురికి వారి వారి అవసరాలను బట్టి అందిస్తారు. రక్తం అవసరమైన వారికే కాదు. దానిని దానం చేసే దాతలకూ ఆరోగ్యానికి మేలు కలుగుతుంది. రక్తదాతలకు సాటి మనుషుల ప్రాణాలు కాపాడే అవకాశం లభిస్తుంది. ఇది సాటిలేని సంతృప్తిని ఇస్తుంది. రక్తదానం చేసేవారిలో గుండెకు సంబంధించిన రోగాలు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. తరచూ రక్తదానం చేయడం వల్ల శరీరంలో ఉత్పత్తయ్యే ఇనుము శాతం పూర్తి నియంత్రణలో ఉండడమే దీనికి కారణం. రక్తదానం క్యాన్సర్ బారిన పడే అవకాశాల్ని దాదాపుగా తగ్గిస్తుంది. రక్తదానం చేసేవారికి తమ శరీరానికి సంబంధించిన అనేక రకాలైన రక్త పరీక్షలను పూర్తిగా, ఉచితంగా చేసుకునే అవకాశం దొరుకుతుంది. దీనివల్ల రక్తదానం చేసేవారు తమకు తాము ఆరోగ్య వంతులుగా ఉండడానికి తగిన జాగ్రత్తలు తీసుకునే సదుపాయం ఉంది. రక్తదానం చేయడం వల్ల శరీరంలోని కేలరీలు ఖర్చు అవుతాయి. దీంతో బరువు పెరిగే ప్రమాదం నుంచి సులభంగా తప్పించుకోవచ్చు. కొవ్వు తగ్గుతుంది. రక్తపోటు నియంత్రణలో ఉండి, శరీరం ఫిట్‌గా ఉంటుంది. ఎర్ర రక్తకణాల్లో చెడు, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి రక్తదానం చాలా ఉపయోగకరం. శరీరంలో ఇనుము స్థాయిని సమతుల్యం చేస్తుంది. రక్తంలో ఎక్కువగా ఐరన్ ఉంటే గుండెకు హాని చేస్తుంది. కార్డియో వాస్కులర్ వ్యాధులను నివారించేందుకు రక్తదానం ఉపకరిస్తుంది. మహిళల్లో వయస్సు పెరిగిన తర్వాత రుతుస్రావం పూర్తిగా నిలిచి పోయినప్పుడు (మెనోపాజ్ సమయంలో) వారి శరీరంలో నిల్వ ఉండే ఐరన్ స్థాయిని సమతుల్యం చేసుకోవ డానికి రక్తదానం చేయడం చాలా మేలు కలిగిస్తుంది. ఏటా మన దేశంలో 4 కోట్ల యూనిట్ల రక్తం అవసర మవుతుంటే, అందుబాటులో ఉన్నది కేవలం 40 లక్షల యూనిట్లు మాత్రమే.మానవ రక్తానికి ఎలాంటి ప్రత్యామ్నాయం లేదు. రక్తదానం చేయడమంటే ఓ ప్రాణాన్ని కాపాడడమే. ప్రతీ రెండు సెకన్లకు దేశంలో ఎక్కడోచోట ఒకరికి రక్తం అవసరమవుతుంది. ప్రతి రోజూ కనీసం 38,000 మంది రక్తదాతల అవసరం ఉంది. అత్యధికంగా కోరుకునే రక్తం “ఒ” గ్రూప్ దేశంలో ఏటా కొత్తగా 10 లక్షల మంది క్యాన్సర్ బాధితులుగా తేలుతున్నారు. కీమోథెరపీ చికిత్స సందర్భంగా తరచూ వారికి రక్తం అవసరం ఉంటుంది. రక్తదాన ప్రక్రియ పావుగంటలో పూర్తవుతుంది. మన శరీరంలో 10 యూనిట్ల రక్తం ఉంటే, సుమారుగా 1 యూనిట్ రక్తాన్ని దానం చేయవచ్చు. దాని వల్ల దాత శరీరానికి ఎలాంటి ఇబ్బంది ఉండదు. ఆరోగ్య వంతుడైన దాత ప్రతీ 56 రోజులకు ఒకసారి ఎర్ర రక్తకణాలను డొనేట్ చేయవచ్చు. ఆరోగ్యవంతుడైన దాత కనీసం 7 రోజుల విరామంతో సంవత్సరానికి 24 సార్లు ప్లేట్‌లెట్స్ దానం చేయవచ్చు. రక్తం కోసం ప్రతిరోజు ఎంతో మంది ఎదురు చూస్తున్నారు. తలసేమియా లాంటి డేంజర్ వ్యాధి గ్రస్తులకైతే ప్రతి 15 రోజుల కోసారి బ్లడ్ ఎక్కించక పోతే బతకడం కష్టం. కనుక ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి, సాటి మనుషులను బతికించుకుందాం.



# శాపంగా మారుతున్న వృద్ధాప్యం!...

బాల్య, కౌమార్య, యవ్వన, వృద్ధాప్యాలు జీవితంలో ఏ ప్రాణికయినా తప్పనిసరిగా సంభవించే జీవన రేఖలు. ‘ఎండుటాకును చూసి పచ్చటాకు నవ్వింది’ అని తెలుగులో ఒక సామెత ఉంది. పండిపోయి చెట్టు నుంచి రాలే ఎండుటాకును చూసి చెట్టు రెమ్మలకు వేలాడే పచ్చటాకు నవ్విందట. అది గమనించిన ఎండుటాకు పిచ్చిమొహమా రేపు నీకు కూడా నా గతే కదే.. అని పకపకమంటూ ఆ ఎండుటాకు రాలిపోయిందట.మనిషి జీవిత చక్రంలో వచ్చే మార్పులు బాల్యం, యవ్వనం, వృద్ధాప్యం. అయితే మనిషిగా పుట్టిన ప్రతివ్యక్తీ తుదిశ్వాస ఉన్నంతవరకు, ప్రతి దశలోనూ ఎంతో ఆనందంగా జీవించాలని కోరుకుంటాడు. వృద్ధాప్యము లేదా ముసలితనము మానవ జన్మలో చివరి దశ. దీనిని నిర్వచించడానికి వయోపరిమితి లేనప్పటికి, మనిషి శరీరము రోగనిరోధక శక్తిని క్రమక్రమముగా కోల్పోయి చివరకు మరణించే స్థితికి చేరే దశను వృద్ధాప్యముగా చెప్పవచ్చు. నేడు పిల్లలుగా, యువజనులుగా, నడివయస్కులుగా పాత్రలు పోషిస్తున్న అందరూ వృద్ధుల బృందంలోకి అడుగు పెట్టే పరిస్థితి తప్పక వస్తుంది. యవ్వన దశలో వారు సమాజానికి అవసరమైన సమస్త ఉత్పత్తి కార్యకలాపాలలో పాల్గొని రేపటి తరాల ఉజ్వల భవిష్యత్తుకు తమ వంతు కృషి చేసి ఉంటారు. పనులు మాని, లక్ష్యాలు పూర్తి చేసుకుని ఉత్పత్తికి దూరమై విశ్రాంతి తీసుకుంటూ జీవన చరమదశను ముగిద్దామని దీర్ఘ సెలవులో ఉన్న జాతి నిర్మాతలే వృద్ధులు. అందుకే వారికీ ఓ రోజును కేటాయించి సమాజానికి వారు అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ ప్రపంచ వ్యాప్తంగా ఏటా అక్టోబర్ 1న అంతర్జాతీయ వృద్ధాప్య దినాన్ని జరుపు కుంటున్నారు. 1990లో ఐక్యరాజ్య సమితి సాధారణ సభ ప్రతి ఏటా అక్టోబర్ 1ని అంతర్జాతీయ వృద్ధాప్య దినంగా జరుపుకోవాలని నిర్ణయించింది. దీనినే అంతర్జాతీయ వయోవృద్ధుల దినంగా కూడా పిలుస్తున్నారు. ఐక్య రాజ్య సమితి అంచనా ప్రకారం ప్రపంచంలో ప్రతి 10 మందిలో ఒకరు ఇప్పుడు 60 ఏళ్ల వయసును కలిగి ఉన్నారు. 2050 నాటికి ప్రపంచంలోని ప్రతి అయిదుమందిలో ఒకరు 60 ఏళ్లు ఆ పైబడి వయసు కలిగి ఉంటారట. 2150వ సంవత్సరానికి ప్రపంచంలో ప్రతి ముగ్గురు వ్యక్తుల్లో ఒకరు ముదుసలిగా ఉంటారట. సీనియర్ సిటిజన్లుగా పేరు పడిన ఈ వయోవృద్ధుల అవసరాలు తీర్చే కృషిలో వ్యక్తులూ, సమాజమూ పునరంకితం అయేందుకు గాను ప్రపంచం వ్యాప్తంగా అన్ని దేశాలూ అంతర్జాతీయ వృద్ధాప్య దినాన్ని జరుపు తున్నాయి. తన కుమారులకు, కుమార్తెలకు, మనుమళ్ళకు, ముని మనుమలకు సలహాలు ఇచ్చే వయస్సు కూడా ఇదే. దీనికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం కూడా వృద్ధుల సంక్షేమానికి కొన్ని జాతీయ ప్రణాళికను, కొన్ని మార్గదర్శకాలను ప్రకటించింది. అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా గత 2007లో వృద్ధుల కోసం పోషణ, సంక్షేమం కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చింది. అయితే, ఈ చట్టాలు అమలుకు పూర్తిగా అమలుకు నోచుకోవడం లేదన్నది తెలిసిన సత్యమే. వృద్ధుల సమస్యల పరిష్కారానికి సమాజంలో ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపాలి. వేధింపులు, ఆరోగ్య సమస్యల నుంచి వృద్ధులను దూరంగా ఉంచేలా కుటుంబ సభ్యులంతా చొరవ చూపాలి. జీవితంలో వృద్ధాప్యం అనేది చివరి దశ కావడంతో- వారిలో శారీరక మార్పులను ఆపడం ఎవరితరం కాదు. వృద్ధాప్యం అన్నది శరీరానికే కానీ మనసుకు కాదని ప్రతివారూ తెలుసు కోవాలి. ప్రస్తుతం అరవయ్యేళ్ల వయసు దాటిన వారు దేశంలో 15 కోట్ల మేరకు ఉంటారని అంచనా. వీరిలో సుమారు కోటిన్నర మందికి పైగా ఒంటరి జీవితం సాగిస్తున్నారు. ఆధునిక వైద్య సదుపాయాలు, ఔషధాలు అందుబాటు లోకి రావడంతో ఆయుర్దాయం పెరుగుతోంది. దీంతో వృద్ధుల సంఖ్య అదే స్థాయిలో అధిక మవుతోంది. ప్రపంచంలో ఎక్కువ మంది వృద్ధులు ఉన్న దేశంగా చైనా మొదటి స్థానంలో ఉంది. ఇక్కడ 60 ఏళ్లకు పైబడినవారు 16.7 కోట్ల మంది, 80 ఏళ్లకు పైబడిన వారు పది లక్షల మంది ఉన్నారు. 80 ఏళ్లకు పైబడిన వారి ‘సూపర్ సీనియర్ సిటిజన్స్’ అంటారు. జపాన్‌లో నూటికి 30 శాతం మంది 60 ఏళ్లు పైబడిన వారు ఉన్నారు. 2050 నాటికి 64 దేశాలు 30 శాతం వృద్ధులతో నిండి పోతాయట! అంటే వృద్ధుల జనాభా 120 కోట్లకు చేరుతుంది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 80 శాతం వృద్ధులుంటారని ఐక్యరాజ్యసమితి చెబుతోంది. 2050 నాటికి మన దేశంలో వృద్ధుల జనాభా 30 కోట్లపైనే ఉండే అవకాశముంది. మన దేశంలో ప్రతి ఐదుగురు వృద్ధుల్లో ఒకరు ఒంటరిగా జీవిస్తున్నారు. ముగ్గురిలో ఒకరు వేధింపులకు గురి అవుతున్నారు. ‘హెల్పేజ్ ఇండియా’ అధ్యయనం నిగ్గుతేల్చిన విషయమిది. వృద్ధుల సంరక్షణ వారి పిల్లల కనీస బాధ్యత. వయసుడిగిన దశలో తమ వారసుల నుంచి వారు కోరుకునేది ప్రేమ పూర్వక పలకరింపు, ఆదరణ, అభిమానాలే తప్ప- ఆడంబరాలు, విలాసాలు కాదు. వృద్ధాప్యంలో ఆరోగ్య సమస్యలే కాదు, ఆర్థిక, సామాజిక సమస్యలు వారిని చుట్టు ముడుతాయి. ఇలాంటి సమయంలో వారికి అండగా నిలవాల్సి ఉండాలి. 60 ఏళ్లు పైబడిన అనుభవజ్ఞుల శక్తిని, అనుభవ సారాన్ని ఉపయోగం చేసుకుంటే తప్పకుండా ఏ దేశమైనా పురోగమిస్తుంది అనడంలో అతిశయోక్తి లేదు. పేద, మధ్యతరగతి కుటుంబాల వారే కాదు, సంపన్న కుటుంబాల లోనూ వృద్ధులైన తల్లిదండ్రులను వృద్ధాశ్రమంలో చేర్పించి తమ పని పూర్తయిందను కుంటున్నారు. రేపు తమదీ ఇదే బతుకని వారు మరచి పోతున్నారు. సంతానం ఉన్నవారు, లేనివారు అనే తేడా లేకుండా పిల్లలు కళ్లముందున్నప్పటికీ కొందరు వృద్ధులు అనాథలుగా మారుతున్నారు. ఆవేదనతో మానసిక క్షోభను అనుభవిస్తున్నారు. సంపాదన అనే వ్యామోహంలో పడి కొందరు యువకులు తల్లిదండ్రుల ప్రేమను పోగొట్టు కుంటున్నారు. మరికొంత మంది బంధాలను దూరం చేసు కుంటున్నారు. జాతీయ స్థాయిలో వృద్ధుల స్థితిగతులపై ‘హెల్పేజ్ ఇండియా’ వెలువరించిన నివేదికలో అనేక ఆసక్తికర అంశాలు వెలుగు చూశాయి. సొంత కుటుంబ సభ్యులనుంచే నిరాదరణ ఎదురవుతోందంటూ 56 శాతం వృద్ధులు స్పందించారు. కుమారుల్లో 57 శాతం, కోడళ్లలో 38 శాతం పెద్దవారిని ఆదరించడం లేదట. తమ హక్కుల సంరక్షణ కోసం రూపొందించిన చట్టాలపై వృద్ధుల్లో కొంతవరకు అవగాహన ఉన్నప్పటికీ, కుటుంబ గౌరవం మంట గలుస్తుందన్న భయంతో పోలీసులను ఆశ్రయించటం లేదన్నది 52 శాతం వృద్ధుల స్పందన. వృద్ధులపై వేధింపుల నిరోధానికి కేంద్రం ఒక చట్టం చేసింది. ‘తల్లిదండ్రులు, వృద్ధుల సంక్షేమ నిర్వహణ చట్టం’గా వ్యవహరించే దీని గురించి చాలామంది వృద్ధులకు తెలియదు. గ్రామీణ వృద్ధుల్లో 45 శాతం మంది దీర్ఘకాల అనారోగ్యాలతో బాధపడుతున్నారని జాతీయ నమూనా సర్వే తెలిపింది. ఇంట్లో ఎన్ని బాధలు పడుతున్నా నోరువిప్పని వృద్ధులు ఢిల్లీలో 92 శాతం వరకు ఉంటారని హెల్ప్ ఏజ్ ఇండియా అధ్యయనం తెలిపింది. నేటి ఆధునిక కాలంలో వృద్ధాశ్రమాలు ఎక్కువ సంఖ్యలో ఏర్పాటుకావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వృద్ధులు ప్రశాంతంగా కాలం గడపడానికి అవసరమైన చేయూత అందచేయడం కుటుంబ సభ్యులందరి కనీస బాధ్యత. వృద్ధాప్యంలో ఉన్నవారితో ప్రతిరోజూ కాసేపైనా గడపాలి. వారి అనుభవాల్ని తెలుసుకోవాలి. ఈరోజు మనం వృద్ధులకు ప్రేమను పంచితే- రేపు మన వృద్ధాప్యంలో మనం కూడా ప్రేమను పొంద గలుగుతాం అని యువత గుర్తించాలి. వృద్ధులను మన జాతి సంపదగా గుర్తించాలి. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసినా, కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నం అవుతున్నందున వయోధికులకు ఈ పరిస్థితి ఎదురవుతోంది. ఉమ్మడి కుటుంబ వ్యవస్థకు పూర్వ వైభవం వచ్చినపుడే వృద్ధులకు గౌరవం పెరుగుతుంది. అన్నింటికన్నా కుటుంబ సభ్యుల ఆదరణే వారికి కొండంత అండ అన్న సంగతిని విస్మరించరాదు.

# ప్లాన్ అదిరిందయ్యా బాబీ



మెగాస్టార్ చిరంజీవి వరుసగా హిట్ ప్రాజెక్టులతో దూసుకెళ్తున్నారు. 'విశ్వంభర', 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాల తర్వాత, దర్శకుడు బాబీ దర్శకత్వంలో మరో భారీ మల్టీస్టారర్ మూవీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 'వాల్తేరు వీరయ్య' విజయాన్ని మళ్లీ రిపీట్ చేయాలనే ఆలోచనతో ఈ సినిమా ప్లాన్ అవుతోంది. ఈ సారి చిరుతో కలిసి మోహన్ లాల్ స్క్రీన్ షేర్ చేయబోతున్నట్లు టాలీవుడ్ వర్గాల సమాచారం. మరోవైపు మళయాళ బ్యూటీ మాళవికా మోహనన్ హీరోయిన్‌గా నటించబోతున్నట్లు టాక్. ఈ కాంబినేషన్‌పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. చిరంజీవితో పాటు మరో స్టార్ కూడా! మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం ఫుల్ స్పీడ్ మీదున్నారు. వరుస సినిమాల్ని లైన్లో పెడుతూ కుర్ర హీరోలకు సైతం పోటీ ఇస్తున్నారు. ప్రస్తుతం ఆయన విశ్వంభర, మన శంకరవరప్రసాద్ గారు చిత్రాల్లో నటిస్తూనే బాబీతో మరో ప్రాజెక్టుకు పచ్చజెండా ఊపేశారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న మన శంకరవరప్రసాద్ గారు మూవీ సంక్రాంతికి రానుండగా, విశ్వంభర కూడా వచ్చే ఏడాదే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ రెండు షూటింగ్ దశలో ఉండగానే చిరంజీవి మరో ప్రాజెక్టును మొదలుపెట్టారంటే ఆయన ఎంత స్పీడ్‌గా ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. తనకు 'వాల్తేరు వీరయ్య'తో బ్లాక్‌బస్టర్ హిట్ ఇచ్చిన బాబీతో చిరంజీవి మూవీ చేస్తున్నారన్న వార్తలు రాగానే మెగా ఫ్యాన్స్ సంబరపడిపోయారు. చిరంజీవి కాస్త డౌన్‌లో ఉన్న సమయంలో వచ్చిన ఈ మూవీ ఆయనలోని మాస్‌ని మరోసారి బయటపెట్టి హిట్ కొట్టింది. ఆయన యాక్టింగ్, కామెడీ, యాక్షన్ సీక్వెన్స్ ప్రేక్షకుల్ని బాగా ఆకట్టుకున్నాయి.

# స్త్రీ 2లో ధామా ప్రభంజనం?
# రష్మిక ఎంట్రీపై భారీ అంచనాలు!



కోవిడ్ తర్వాత నార్తిండియాలో థియేటర్‌కు వెళ్లే సినీ జనాల సంఖ్య తగ్గిపోయిందని తెలిసిందే. మరోవైపు హిందీలో థియాట్రికల్ రిలీజ్‌తో ప్రేక్షకులకు కావాల్సిన వినోదాన్ని అందించేంతగా సినిమాలేమీ పెద్దగా రాలేదనే చెప్పాలి. ఇదిలా ఉంటే ఇంకోవైపు ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ సంఖ్య పెరగడం కూడా ఉత్తరాది రాష్ట్రాల్లో థియాట్రికల్ బిజినెస్ చాలా ప్రభావం పడింది. ఈ ఏడాది ఛావా, స్త్రీ 2,  సినిమాలు మినహా హిందీలో ప్రేక్షకులను ఇంప్రెస్ చేసే సినిమాలేమీ లేవు. వార్ 2, సికందర్, సితారే జమీన్ పర్, రైడ్ 2 భారీ అంచనాల మధ్య విడుదలై ఆశించిన స్థాయిలో ఆడలేకపోయాయి. ఇక ప్రస్తుతం హిందీతోపాటు సౌతిండియా ప్రేక్షకుల చూపంతా ఆయుష్మాన్ ఖురానా, రష్మిక మందన్నా కాంబోలో వస్తున్న సినిమాపైనే ఉంది. మ్యాడ్ డాక్ ఫిలిమ్స్ తెరకెక్కించిన హార్రర్ మూవీ స్త్రీ 2 సూపర్ హిట్‌గా నిలిచింది. బాలీవుడ్‌కు దీపావళి సీజన్‌లో మంచి బిజినెస్ ఉంటుందని తెలిసిందే. ఈ నేపథ్యంలో మ్యాడ్‌డాక్ హార్రర్ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా వస్తున్న థియేటర్లలో విడుదలవుతుండటంతో అంచనాలు పెరిగిపోతున్నాయి. ఈ సీజన్‌కు విడుదలవుతున్న సినిమాలేవీ లేకపోవడం కూడా రష్మిక, ఆయుష్మాన్ సినిమాకు బాగా కలిసొస్తుందని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. మరి ఈ మూవీతో బాలీవుడ్‌కు మరో సక్సెస్ రావడం పక్కా అయిపోయినట్టేనని అర్థమవుతున్నా.. త్వరలోనే దీనిపై క్లారిటీ రానుంది.

# కాంస్య పతకం గెలిచిన ఆర్చర్ జ్యోతి సురేఖ




భారత ఆర్చర్ జ్యోతి సురేఖ వెన్నం .. వరల్డ్‌కప్ ఫైనల్‌ల్లో కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నది. మహిళల కాంపౌండ్ ఆర్చరీలో పతకం సాధించిన తొలి భారతీయ క్రీడాకారిణిగా నిలిచింది. ఏషియన్ గేమ్స్ చాంపియన్ అయిన జ్యోతి సురేఖ.. వరల్డ్‌కప్‌లో వరల్డ్ నెంబర్ 2 ప్లేయర్ ఎల్లా గిబ్సన్ నుంచి గట్టి పోటీ ఎదుర్కొన్నది. కానీ ఆ బ్రిటన్ ప్లేయర్‌ను ఖంగుతినిపించింది. 15 పర్ఫెక్ట్ షూట్స్‌తో 150-145 స్కోరు సాధించిందామె. నాన్‌జింగ్‌లో జరిగిన వరల్డ్ కప్ సీజన్ ఫైనల్‌లో 29 ఏళ్ల భారతీయ షూటర్ 143-14- స్కోరుతో క్వార్టర్స్‌లో అలెక్సిస్ రుయిజ్‌పై గెలుపొందింది. సెమీఫైనల్లో తీవ్ర పోరాటం చేసింది జ్యోతి. వరల్డ్ నెంబర్ వన్ ఆండ్రియా బెకరా చేతిలో 143-145 స్కోరుతో ఓటమి పాలైంది. మూడవ రౌండ్‌లో ఓ దశలో జ్యోతి(87-86) ఒక్క పాయింట్ తేడాతో లీడింగ్‌లో ఉన్నది. కానీ ఫోర్త్ ఎండ్‌లో బెకరా వరుసగా మూడు 10 పాయింట్లు సాధించింది. ఆ తర్వాత 116-115 స్కోరుతో లీడింగ్‌లోకి వెళ్లింది. ఇక ఫిఫ్త్ ఎండ్‌లో 29-28 స్కోరుతో బెకర దూసుకెళ్లింది.

# "ఎల్లమ్మ " సినిమాలో దేవి శ్రీ ప్రసాద్ హీరోగా ఎంట్రీ .. డైరెక్టర్ వేణు కొత్త సర్‌ప్రైజ్





ప్రఖ్యాత మ్యూజిక్ డైరెక్టర్ దేవీ శ్రీ ప్రసాద్ ఇప్పుడు హీరోగా ఎంట్రీ ఇస్తున్నాడు. ఇంతవరకు తన మ్యూజిక్ తో ప్రేక్షకులను ఉర్రుతలూగించిన దేవీ శ్రీ ప్రసాద్, ఇప్పుడు "ఎల్లమ్మ" సినిమాలో ప్రధాన పాత్రలో నటిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఈ చిత్రాన్ని బలగం సినిమాతో దర్శకుడిగా మంచి పేరు తెచ్చుకున్న వేణు తెరకెక్కించనున్నాడు. బలగం సినిమా ఎంత భారీ హిట్ సాధించిందనేది ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇప్పుడు అదే ఉత్సాహంతో తెలంగాణ నేపథ్యానికి సంబంధించిన కథతో ఎల్లమ్మ అనే సినిమాని దర్శకుడు వేణు ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నాడు. "ఎల్లమ్మ" సినిమాకు మొదట నేచురల్ స్టార్ నాని హీరోగా అనుకున్నారు. ఆ తర్వాత నితిన్‌కి అవకాశం దక్కినప్పటికీ, నితిన్ కూడా ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నాడు. తర్వాత బెల్లంకొండ సాయి శ్రీనివాస్ పేరు వినిపించినప్పటికీ, అతనూ ఆ పాత్రను స్వీకరించలేదు. ఇంతలో, ఓ పెద్ద సర్‌ప్రైజ్ గా దేవీ శ్రీ ప్రసాద్ పేరు హీరోగా ఖరారు అయ్యిందని వార్తలు వస్తున్నాయి. ఇందులో ఎంత నిజముంది అనే దానిపై క్లారిటీ లేదు. ఒకవేళ ఇదే నిజమైతే దేవీ శ్రీ ప్రసాద్ తన నటనతో ప్రేక్షకులకు ఎలాంటి కొత్త అనుభూతి అందిస్తాడో చూడాల్సి ఉంది. ఇక ఈ సినిమాకి సంబంధించి తాజాగా ఓ వార్త నెట్టింట హల్‌చల్ చేస్తుంది. దేవీ శ్రీ ప్రసాద్ సరసన నటించే హీరోయిన్ కూడా కన్‌ఫాం అయిందని అంటున్నారు. అందాల భామ కీర్తి సురేష్ ఈ సినిమాలో హీరోయిన్ గా నటిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. మొదట నుండి కీర్తి పేరు వినిపించగా, తాజా ప్రచారంతో హీరోయిన్ మార్పు ఉండదనే నిర్ధారణకు వస్తున్నారు సినీ ప్రియులు. ప్రస్తుతం కీర్తి సురేష్.. విజయ్ దేవరకొండతో సినిమా చేస్తున్నా కూడా ఈ ప్రాజెక్ట్‌లో ఆమె ప్రధాన పాత్రలో నటించనుందని సమాచారం. ఇలా, ఎల్లమ్మ సినిమా హీరో, హీరోయిన్ కాంబినేషన్ ప్రేక్షకులలో ఆసక్తిని రేకెత్తిస్తోంది. సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడించనున్నారు.

# కెప్టెన్ అయినా మారలేదు  కోహ్లీ-రోహిత్‌తో అదే అనుబంధం" శుభ్‌మన్ గిల్




టెస్టు కెప్టెన్‌గా స్వదేశంలో మొదటి సిరీస్ గెలుపొందిన శుభ్‌మన్ గిల్ వన్డే సారథిగా తొలి సిరీస్ ఆడబోతున్నాడు. వరల్డ్ కప్ సన్నద్ధతలో ఒకటైన ఆస్ట్రేలియా పర్యటననూ విజయంతో ముగించాలని భావిస్తున్నాడీ యంగ్‌స్టర్. పెర్త్ స్టేడియంలో ఆదివారం తొలి మ్యాచ్‌కు ముందు అతడు మీడియాతో మాట్లాడుతూ సీనియర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ తో అనుబంధం గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. కెప్టెన్సీ వచ్చినంత మాత్రాన తానేమీ మారలేదని, తమ మధ్య మునపటి సాన్నిహిత్యమే కొనసాగుతోందని గిల్ వెల్లడించాడు. అనుభవజ్ఞులైన విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు ఆస్ట్రేలియా పర్యటనతో కఠిన పరీక్ష ఎదుర్కొంటున్నారు. ఫామ్ చాటుకొని వన్డే వరల్డ్ కప్‌లో చోటే లక్ష్యంగా పెట్టుకున్నారిద్దరూ. మరోవైపు గిల్ పరిస్థితి వేరు. నాయకుడిగా తొలి వన్డే సిరీస్ అది కూడా తాను ఎంతగానో ఆరాధించిన ఆటగాళ్లను నడిపించనున్నాడు అతడు. ఈ నేపథ్యంలో.. కెప్టెన్సీ మార్పుతో కోహ్లీ, రోహిత్‌తో గిల్ మధ్య అనుబంధం చెడిందనే వార్తలు వస్తున్నాయి. అయితే.. అవన్నీ కట్టుకథలని అంటున్నాడు గిల్. 'బయట ఏవేవో మాట్లాడుతున్నారు. కానీ, మా మధ్య ఎలాంటి విభేదాలు లేవు. ఇంతకుముందు మేము ఎలా ఉన్నామో ఇప్పుడూ అలానే ఉన్నాం. రోహిత్, విరాట్‌కు చాలా అనుభవవం ఉంది. వైట్ బాల్ క్రికెట్‌లో ఇద్దరూ అత్యుత్తమ ఆటగాళ్లు. వీళ్లకు ఆస్ట్రేలియాలోనిపిచ్ గురించి.. పరిస్థితుల గురించి వాళ్లకు బాగా తెలుసు. అందుకే నాకు ఏ సందేహం వచ్చినా వాళ్లను సంప్రదిస్తా. ఏ మొహమాటం లేకుండా ఇద్దరూ నాకు అన్ని విషయాలు చెబుతారు. మనుషుల ఆలోచనలు తెలుసుకొని.. ఆటపై నా సొంత అవగాహన పెంచుకోవాలనుకుంటా. మ్యాచ్ సమయంలో పరిస్థితులకు తగ్గట్టుగా నిర్ణయాలు తీసుకుంటా' అని గిల్ వెల్లడించాడు.వారసత్వాన్ని కొనసాగించడంపై యాభై ఓవర్ల ఫార్మాట్‌లో వెటరన్స్ ధోనీ, కోహ్లీ, రోహిత్ వారసత్వాన్ని కొనసాగించడంపై కూడా గిల్ స్పందించాడు. వన్డే కెప్టెన్ అయ్యాక కోహ్లీ, రోహిత్‌తో మాట్లాడాను. జట్టును ఎలా నడిపించాలి? డ్రెస్సింగ్ రూమ్‌లో ఎలాంటి కల్చర్ ఉండాలి? వంటి విషయాలను వాళ్లతో ప్రస్తావించాను. ఈ దిగ్గజ ఆటగాళ్లు నాతో చెప్పిన అంశాలు, సూచనలు అన్నీ నాకెంతగానో ఉపయోగపడనున్నాయి. వన్డేల్లో ధోనీ, కోహ్లీ, రోహిత్ వారసుడిగా ఎంపికవ్వడం చాలా థ్రిల్లింగ్‌గా అనిపిస్తోంది. ఈ ముగ్గురి నుంచి నేను చాలా విషయాలు నేర్చుకున్నా. ఇదివరకూ చెప్పినట్టే ధోనీ, రోహిత్‌లా ప్రశాంతంగా కనిపిస్తూనే.. విరాట్‌లా దూకుడు కనబరుస్తా అని గిల్ పేర్కొన్నాడు.సుదీర్ఘ కాలం భారత జట్టుకు ఆటగాడిగా, నాయకుడిగా రోహిత్, విరాట్ విశేష సేవలందించారు. అయితే.. ఒకరితర్వాత ఒకరు టీ20లు, టెస్టులకు వీడ్కోలు పలికారు. ప్రస్తుతం వీరు కొనసాగుతున్న ఫార్మాట్ వన్డే మాత్రమే. వచ్చే వన్డే వరల్డ్ కప్‌లో ఆడాలనుకుంటున్న ఈ వెటరన్ బ్యాటర్లకు.. ఆస్ట్రేలియా సిరీస్ ఎంతో కీలకం కానుంది. మూడు వన్డేల్లో పెద్ద ఇన్నింగ్స్‌లు ఆడింతే.. మరో సిరీస్‌కు ఎంపికయ్యే అవకాశాలున్నాయి. దాంతో, అనుభవజ్ఞులైన ఈ ఇద్దరూ తమ సత్తా చాటితే టీమిండియాకు తిరుగుండదని విశ్లేషకులు అంటున్నారు. ఆస్ట్రేలియాపై రోహిత్, కోహ్లీకు మెరుగైన రికార్డుంది. రోహిత్ 19 మ్యాచుల్లో.. 990 రన్స్ సాధించగా.. రన్ మెషీన్ విరాట్ 18 మ్యాచుల్లో 802 పరుగులు బాదాడు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com